

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 24 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 22





## శవాలను తీసుకెళ్లడానికి
# దారేది

దశాబ్దాలుగా వెంగళరావుపేట గ్రామంలో చోటు చేసుకుంటున్నటువంటి అవమానీయమైన సంఘటనలు

శవాలను కూడా పోనీయకుండా ఉప్పెడు పాయకు దారి మూసివేత

గ్రామస్తుల ఆవేదన పట్టింపు లేని అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు

7 లో



- పదవులపై కాంగ్రెస్ నాయకుల ఆశలు
- రాష్ట్ర స్థాయి పదవుల పై పలువురి కన్ను
- ఇప్పటికే కొందరు కొనసాగుతున్నా మరి కొందరి ప్రయత్నాలు
- ఎమ్మెల్యేల ఆశీర్వాదం ఉన్న నాయకులకు పదవి
- ఈసారైనా పదవులు వచ్చేనా !

# ఊరిస్తున్న నామినేటెడ్



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీలోని పలువురు నేతల్లో నామినేటెడ్ పదవుల పై ఆశలు చిగురిస్తున్నాయి. వచ్చే నెల 15 లోగా పదవులు భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం సూచించిన నేపథ్యంలో మరోసారి ఆశలు రేకెత్తిస్తున్నాయి. ప్రస్తుతం డిసిసి అధ్యక్షుల నియామకం పూర్తవడం, గ్రామ పంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో నేతలు, కేడర్ ను ఉత్సాహ పరిచేందుకు పదవుల భర్తీకి అధిష్టానం కసరత్తు ప్రారంభించినట్లు తెలిసింది మిగతా 2లో..

## రేవంత్ రెడ్డి దేవాదుల పర్యటనతో స్థానిక ప్రజలకు ఎలాంటి లాభం లేదు



పర్యటనల పేరుతో ప్రజాధనం వృధా చేయడం సరికాదు

రేవంత్ రెడ్డి సీఎం హోదాలో మూడుసార్లు దేవాదాల ప్రాజెక్టును సందర్శించిన అభివృద్ధి శూన్యం

కెసిఆర్ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి చెందింది

కెసిఆర్ ను విమర్శించే అర్హత రేవంత్ రెడ్డికి లేదు

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నే ములుగు జిల్లా అభివృద్ధి చెందింది

ఐదు మండలాలను మంత్రి సీతక్క పట్టించుకోకపోవటం సరికాదు

సీతక్కకు పంచాయతీరాజ్ శాఖ కన్నా పర్యాటక శాఖ కేటాయిస్తే బాగుంటుంది

బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి

8 లో

## పీడీ యాక్ట్ నమోదు చేసి నగర బహిష్కరణ చేయాలి



కార్యకర్తల జోలికి వస్తే ఊరుకేనేది లేదు

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్, వినయ్ భాస్కర్ పై పీడీ యాక్ట్ నమోదు చేసి నగర బహిష్కరణ చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మిగతా 2లో..

## అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

6 లో





2 లో

## న్యాయ సేవ సంస్థ ద్వారా చిట్ ఫండ్ బాధితుల చెక్కుల పంపిణీ



# ఊరిస్తున్న నామినేటెడ్

మొదటి పేజీ తరువాయి..

ఇందులో భాగంగా మార్చి 15 లోగా ఖాళీగా ఉన్న పదవులు భర్తీ చేయనున్నారు.అయితే పదేళ్లపాటు అధికారానికి దూరంగా ఉండగా అధికారంలోకి వచ్చాక ఎంతో మంది సీనియర్లు అవకాశాలు రాక ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వచ్చి రెండున్నరేళ్లు గడుస్తోంది. పార్టీ అనుబంధ విద్యార్థి, యువజన , మహిళ, కార్మిక తదితర విభాగాలకు చెందిన వారంతా రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్టల భర్తీలో తమ పేర్లను పరిశీలిం చా లని కోరుతున్నారు. ఉగాది లోపు పదవులు భర్తీ చేయాలని అధిష్టానం కోరిన నేపథ్యంలో ఆశావహుల్లో మళ్లీ ఆశలు రేకెత్తుతున్నాయి. అయితే ప్రతీ సారి ఇలాగే చర్చకు రావడం , మళ్లీ వాయిదా పడడం పరిపాటిగా మారిందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో ఈసారైనా పదవులు భర్తీ చేస్తారా లేదా అనే అసహనం పార్టీ నేతలు, కార్యకర్తల్లో ఉంది. పార్టీ పదవులూ భర్తీ చేయకపోవడంతో వాటి విషయంలోనూ నిరీక్షణే నెలకొంది .

### ఎమ్మెల్యేల ఆశీస్సులతోనే...

ఏ పదవి దక్కాలన్నా స్థానిక ఎమ్మెల్యే ల సిఫారసులే కీలకంగా మార డంతో ఈ దఫా ఉమ్మడి జిల్లా నుండి ఎవరికి ఆవకాశం వస్తుందనోనని ఎదురు చూస్తున్నారు. ఎమ్మెల్యే టికెట్ల నుంచి ఇటీవల డిసిసి వరకు చాలా మంది నాయకులు ఆశించారు. నామినేటెడ్ పోస్టుల భర్తీలోనూ ప్రజా ప్రతినిధుల చ ఆశీర్వాదం ఉంటేనే పోస్టులు దక్కే అవకాశం ఉంది.

# పీడీ యాక్ట్ నమోదు చేసి నగర బహిష్కరణ చేయాలి

మొదటి పేజీ తరువాయి..

హనుమకొండ లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదుట మీడియా సమావేశం లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ పై తీవ్ర స్థాయిలో విమర్శించారు. రాజకీయ లాభాల కోసం జిల్లా ను ముక్కలు చేశారని ఆరోపించారు. గతంలో శ్రీ భద్రకాళి ఆలయ పరిసరాల్లో గుడిసెల తొలగింపు పై తీర్మానం చేసి ఇప్పటు అమ్మ వారి పేరుతో రాజకీయాలు చేయడం ద్వంద్వ వైఖరని పేర్కొన్నారు.ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టడం ఆపాలని సూచించారు.

# న్యాయ సేవ సంస్థ ద్వారా చిట్ ఫండ్ బాధితుల చెక్కుల పంపిణీ

వరంగల్ లీగల్: 23 ఫిబ్రవరి మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ జిల్లా న్యాయ సేవ సంస్థను ఆశ్రయించిన 79 మంది అచల చిట్ఫండ్ బాధిత సభ్యులకు వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవ సంస్థ చైర్మన్ వి బి నిర్మల గీతాంబా , అచల చిట్ఫండ్ యాజమాన్యం, చిట్ ఫండ్ రిజిస్ట్రార్ సంయుక్తంగా జారీ చేసిన చెక్కులను చిట్ఫండ్ బాధితులకు 3 కోట్ల 67 లక్షల 27 వేల 224 రూపాయల చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. అర్హులైన లబ్ధిదారులు తమ గుర్తింపు కార్డులు, సంబంధిత పత్రాలతో న్యాయ సేవాధికార సంస్థ ముందు హాజరయ్యారు. అచల చిట్ఫండ్ యజమాన్యంతో మధ్యవర్తిత్వం అనంతరం ఆయా చిట్ ఫండ్ బాధిత సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు. చిట్ఫండ్ సంస్థ నుండి డబ్బులు రావాల్సిన లబ్ధిదారులకు రాష్ట్రవ్యాప్తంగా మొదటిసారిగా వారు చెల్లించిన డబ్బును జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా తిరిగి ఇప్పించడం జరిగిందని ప్రధాన న్యాయమూర్తి నిర్మల గీతాంబా అన్నారు. చిట్ ఫండ్ సంస్థలు వారి ఇష్టమైన రీతిన ప్రభుత్వ నియమ నిబంధనల, చట్ట పరిధిలో కార్యకలాపాలు చేయాలని, వారి వల్ల ఆర్థికంగా నష్టపోయిన బాధితులకు తగిన పరిహారం అందించుట, వారికి న్యాయ పరిరక్షణ కల్పించుట ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఈ సందర్భంగా బాధితులు వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయికుమార్,అచల చిట్ ఫండ్ యాజమాన్యం, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెర్ల డేంజర్ జోన్ ఇళ్లపై సమగ్ర విచారణకు ఆదేశాలు



## జనవరి 21న వచ్చిన లేఖల ఆధారంగా 7 రోజుల్లో నివేదిక కోరిన తహసీల్దార్

మల్హర్, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య :జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ పరిధిలోని మల్హర్రావు మండలం తాడిచెర్ల గ్రామంలో డేంజర్ జోన్గా గుర్తించిన ప్రాంతాల్లో ఉన్న ఇళ్లపై సమగ్ర ఫీల్ స్థాయి విచారణ నిర్వహించాలని తహసీల్దార్ కార్యాలయం సర్క్యులర్ జారీ చేసింది.కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయం నుంచి జనవరి 21వ తేదీన తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన లేఖలు మరియు మెమోలను ఆధారంగా తీసుకుని ఈ విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు అధికారులు వెల్లడించారు. డేంజర్ జోన్లో ఉన్న ఇళ్ల వివరాలపై పూర్తి స్థాయి నివేదిక సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈ విచారణలో డేంజర్ జోన్ పరిధిలో మొత్తం ఎన్ని ఇళ్లు ఉన్నాయో, వాటిలో విద్యుత్ కనెక్షన్ ఉన్న ఇళ్లు ఎన్ని, లేనివి ఎన్ని అనే వివరాలతో పాటు, ఆయా ఇళ్లకు ఇచ్చిన విద్యుత్ కనెక్షన్ గృహ వినియోగమా లేక తాత్కాలిక కనెక్షనా అనే అంశాన్ని కూడా నమోదు చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఆ ఇళ్లు నివాసంలో ఉన్నాయా లేదా ఖాళీగా ఉన్నాయా అనే అంశాన్ని కూడా క్షుణ్ణంగా పరిశీలించనున్నారు.

ఈ ఫీల్ ఎంక్వైరీ కోసం తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది మరియు తాడిచెర్ల గ్రామ పంచాయతీ సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమించారు. సీనియర్ అసిస్టెంట్ కె. అరుణ్ కుమార్ను టీమ్ లీడర్, ఎంక్వైరీ ఆఫీసర్గా నియమించగా, జి.పి.ఓ లు, పంచాయతీ కార్యదర్శి, కారోబార్తో పాటు ఇతర సహాయక సిబ్బంది విచారణలో పాల్గొననున్నారు. డేంజర్ జోన్లో నివసిస్తున్న ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఫీల్ ఎంక్వైరీ పూర్తిచేసి ఏడు రోజుల్లోపు నివేదికను సబ్ కలెక్టర్, కాటారం వారికి సమర్పించాల్సిందిగా తహసీల్దార్ ఆదేశాలు జారీ చేశారు.

# డబుల్ బెడ్ రూమ్ను సందర్శించిన సర్పంచ్ హసీనాభాను



మహాదేవపూర్ ఫిబ్రవరి 23.మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలం కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ను సర్పంచ్ హసీనాభాను వార్డు సభ్యులతో కలిసి సందర్శించారు. గ్రామంలోని ప్రతి వార్డు పరిశుభ్రతగా ఉండాలన్నదే తమ లక్షంమని ఆమె అన్నారు, డబుల్ బెడ్ రూమ్ లోని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇంటి పరిసరాలు పరిశుభ్రతగా చూసుకోవాలని అలాగే చెత్తను మురికి కాలువలో వేయకుండ పంచాయతీ వారు ఏర్పాటు చేసిన వాహనంలో వేయాలనితెలిపారు.ఇందిరమ్మ ఇండ్లుకు అర్హులైన వారికి ఇండ్లు అందేలా చూస్తానని అన్నారు. అనంతరం కస్తూరిబా పాఠశాలను సందర్శించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలపై సర్పంచ్ హసీనాబాను ఆరా తీశారు.ఉపాధ్యాయులు హాజరు పట్టికను పరిశీలించారు.తాను సందర్శించిన 4 వ వార్డులో ఏమైనా సమస్యలు ఉంటే వార్డు సభ్యురాలుకు కానీ నేరుగా తమ దృష్టికి కానీ తీసుకరావాలని వెంటనే సమస్య పరిష్కరిస్తామని సర్పంచ్ హసీనాభాను హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ తుంగల శ్రీజా, కార్యదర్శి కల్పన,వార్డు సభ్యులు అడప మానస, గడ్డం స్వామి, పడాల రాజ మౌళి, చీర్లవంచ



చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కమిటీ ఏర్పాటు ప్రకటన పట్ల హర్షం

### ప్రభుత్వానికి ఉద్యమ కారుల కృతజ్ఞతలు

మల్హర్, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య : ఉద్యమ కారుల హామీలను నెరవేర్చుతామని అందుకు ఈ నెలాఖరులోగా సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఇటీవల నిజామాబాద్ లో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు ప్రకటన చేయడం హర్షనీయమని టియూఎఫ్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య యాదవ్, ప్రదాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్ల లో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం (టియూఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులను ఆదుకుంటామని మానిఫేస్టోలో ఆరు గ్యారంటీల్లో ఆరవ హామీగా ఉద్యమకారుల అంశాన్ని పెట్టి నేడు అమలు చేయడానికి ఒక ప్రత్యేక సబ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు ప్రకటన చేయడం పట్ల ఉద్యమ కారులు ఆనందం వ్యక్తం చేశారు. ఎనిమిదేళ్ళుగా టియూఎఫ్ ఫోరం అధ్యక్షుడు చీమా శ్రీనివాస్ నేతృత్వంలో అనేక పోరాటాలు విజ్ఞప్తుల తర్వత ప్రభుత్వం గుర్తించేందుకు ప్రకటన చేయడం హర్షనీయమని సబ్ కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమంలో



భాగస్వామ్యం అయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని కోరుతూ ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మానిఫేస్టో కమిటీ చైర్మన్ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు, కేబినెట్ మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ మండల అధ్యక్షులు బూడిద సతీష్, ఉద్యమ కారులు బడితల వెంకటస్వామి, చొప్పరి రాజు, షేక్ చాంద్ పాష, కోండ్ర సారయ్యా, ఆకుల రాజేశం, ఆకుల సదానందం, మద్దుల విజయ, జునగరి పద్మ, సమ్మయ్యా, రవి, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో తాడిచెర్ల విద్యార్థుల ప్రతిభ

మల్హర్, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ లో మల్హర్ రావు మండల కేంద్రమైన తాడిచెర్ల జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో 8 మరియు 9వ తరగతులకు చెందిన 12 మండలాలకు చెందిన విద్యార్థులు ప్రతి మండలం నుంచి ముగ్గురు టాపర్లు చొప్పున 36 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తాడిచర్ల జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు చెందిన ఎండి. షైలాని ప్రథమ, బి. సిరి చందన తృతీయ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.తిరుపతి తెలిపుతూ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. అలాగే నాలుగో స్థానంలో నిలిచిన పి. వర్ధినినీ సైతం అభినందించారు. ఈ ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ కు గైడ్ టీచర్స్ గా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు కుమార స్వామి, వెంకటేశ్వర్లను సైతం ప్రదానోపాధ్యాయులు తిరుపతి ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలుస్తారని ఆకాంక్షించారు.



# విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తుకు 10వ తరగతి కీలకం

### ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్
### జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు
### పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు అందజేత

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 23, మేజర్ సూర్య : విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తుకు 10వ తరగతి కీలకమని ఆమ్ ఆద్మీ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ నాగుల అరవింద్, యువజన విభాగం అధ్యక్షులు కోండ్ర సాయితేజ అన్నారు. సోమవారం భూపాలపల్లి మండలంలోని కొంపెల్లి,






గొర్లవీడు గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భముగా అరవింద్, సాయితేజలు మాట్లాడుతూ విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తుకు 10వ తరగతి పరీక్షలే కీలకమని అన్నారు. 10వ తరగతి విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావరణంలో వార్షిక పరీక్షలు వ్రాసి మంచి మార్కులు తెచ్చుకొని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి భవిష్యత్లో ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

### ఈ నెల 28 వరకు గడువు

గీసుగొండ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని వంచనగిరి ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు 2026– 2027 విద్యా సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ మొదలైందని ప్రిన్సిపల్ బి.సునీత తెలిపారు.ఆన్ లైన్ ద్వారా ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రవేశాల కొరకు ఫిబ్రవరి 28 వరకు ఆన్ లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని పేర్కొన్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని,ఏప్రిల్ 19న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు.

## మహిళ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### అన్నం స్వప్న బ్రహ్మారెడ్డి
### మహిళా సమాఖ్య భవనానికి భూమి పూజ



జఫర్ ఘడ్, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని తమ్మడపల్లి జి సర్పంచ్ అన్నం స్వప్న బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించనున్న మహిళ సమైక్య సంఘం భవనానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా భవనం మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహించడానికి ఎంతో ఉపయోగపడతాయ ని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుక్కెర గంగరాజు, ఏపిఎం కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జారి రాజు, మాజీ సర్పంచ్ అన్నపు పద్మా అశోక్, కాంగ్రెస్ నాయకులు సిహెచ్ కృష్ణమూర్తి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి పంచాయతీ కార్యదర్శి హరీష్, మహిళా సంఘాల ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### చైర్మన్ పాలకుర్తి సారంగపాణిని సన్మానించిన స్నేహితులు



వర్ధన్నపేట ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట మునిసిపలిటి చైర్మన్ గా ఎన్నికైన పాలకుర్తి సారంగపాణిని సోమవారం తన నివాసంలో స్నేహితులు,శ్రేయోభిలాషులు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆశీస్సులతో వర్ధన్నపేట మ నిసిపలిటి చైర్మన్ గా ఎన్నిక కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటు ప్రజా సేవ చేస్తానన్నారు. గతంలో జెడ్పిటిసిగా ప్రజలకు సేవలు అందించానని అదే అనుభవంతో ఇప్పుడు మునిసిపలిటి చైర్మన్గా పట్టణ ప్రజలకు సేవలు అందిస్తానన్నారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 23మేజర్ న్యూస్): ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను సత్వర పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో అన్ని విభాగాల అధికారులతో కలిసి కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే వినతులను ప్రాధాన్యత క్రమంలో స్వీకరించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ముఖ్యంగా భూమి రికార్డుల సవరణ, వారసత్వ మ్యుటేషన్లకు సంబంధించిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచకుండా త్వరగా పరిష్కరించాలని అన్నారు.సామాజిక పింఛన్లు,రేషన్ కార్డులు మరియు ఇతర ప్రభుత్వ పథకాల కోసం వచ్చిన అర్జీలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని అన్నారు.మురుగునీటి కాలువలు, త్రాగునీరు మరియు విద్యుత్ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ,నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన పూజారి సుశీల





తనకు మంజూరైన ఇందిరమ్మ ఇల్లుకు సంబంధించిన స్లాబ్ పూర్తి చేసి వేరిఫికేషన్ పూర్తయి సాంక్షన్ కాని డబ్బులను వెంటనే ఇప్పించగలరని కోరారు.ఇనుగుర్తి మండలం మీట్యాతండ కు చెందిన రైతులు తాము గత 30 సంవత్సరాల నుండి వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నామని అట్టి ఆర్.ఓ.ఎఫ్.ఆర్ భూములకు పట్టాలను మంజూరు చేసి ఇవ్వాలని కోరారు. పట్టణంలోని బేతోల్ గ్రామానికి చెందిన గ్రామస్తులు గ్రామంలోప్రభుత్వ పాటశాల కు చెందిన భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించి వేరొకరికి అమ్మారని అట్టి స్థలాన్ని విచారణ చేసి సమస్యని పరిష్కరించాలని అన్నారు.ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 131 దరఖాస్తులను పరిష్కారానికి అధికారులకు ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్.పి సీ ఈఓ పురుషోత్తం, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, డి.ఎం.ఇండస్ట్రీ శ్రీమన్నారాయణ, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు, శ్రీనివాసరావు, డి.పి.ఓ హరిప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రవి రాథోడ్, జిల్లా వ్యవసాయ అధికారి సరిత,జిల్లా సంక్షేమ అధికారి సబిత,డి.ఎం. సివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, జిల్లా ఉపాధి అధికారి రజిత, ఎల్.డి.యం యాదగిరి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపరింటెండెంట్ మదన్ మోహన్, భూభారతి కోఆర్డినేటర్ సురేష్, మండలాల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం

# డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్:జిల్లా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రూపొందించిన 2026 సంవత్సరం డైరీ, క్యాలెండర్ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం కలెక్టర్ చాంబర్లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం బాధ్యులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సన్మానించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుమతితో జిల్లా వైద్య శాఖ అధికారి ఆధ్వర్యంలో సీపీఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని పవర్ పాయింట్ ప్రదర్శన ద్వారా నిర్వహించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించేందుకు సీపీఆ్ర అవగాహన కలిగి ఉండడం ఎంత ము ఖ్యమో వివరించారు.అదేవిధంగా, ఉద్యోగులు ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో ఎస్బిఐ ద్వారా లభించే బెనిఫిట్స్ గురించి ఎల్డీఎం సమగ్రంగా వివరించారు. సంబంధిత ఆర్థిక సదుపాయాలు, బీమా ప్రయోజనాలు ఇతర సహాయక పథకాలపై సమగ్రంగా వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా 2026 డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ టీజీఓలు రూపొందించిన ఈ డైరీ ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యోగులకు అవసరమైన ముఖ్యమైన జి.ఓలు, జిల్లా స్థాయి అధికారుల సంప్రదింపుల వివరాలు వంటి సమాచారాన్ని డైరిలో సమగ్రంగా పొందుపరచడం అభినందనీయమని అన్నారు. ఉద్యోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సమగ్ర సమాచారం



అందుబాటులో ఉంచినందుకు సంఘ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, టిజిఓ జిల్లా అధ్యక్షులు విజయలక్ష్మి, కార్యదర్శి సునీల్ కుమార్, సహ అధ్యక్షులు మహమ్మద్ సంధాని, కోశాధికారి అజహర్ షరీఫ్, వైస్ ప్రెసిడెంట్స్ శ్రీనివాస్, సంతోష్ కుమార్, మల్లీశ్వరి, మధుసూదన్, శ్రీనివాస్, డాక్టర్ వెంకన్న, సమ్మయ్య, జాయింట్ సెక్రటరీలు రామచందర్, ఫణిభూషణ్, స్వాతి, బాపూరావు, రాధికా రెడ్డి, సురేందర్, పబ్లిసిటీ సిటీ సెక్రటరీ గోపాలకృష్ణ మూర్తి, కల్చరల్ సెక్రటరీ ఎం. రాజేందర్, స్పోరట్స్ సెక్రటరీ భరత్ ఆనంద్, ఈసీ మెంబర్లు ఇందిర, మల్లయ్య, జీవన్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

## ఖిలా వరంగల్ ఏవీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ సూర్య: అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇష్టంగా చదువుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం సాయంత్రం వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ అరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు భోదిస్తున్న ప్రత్యేక తరగతులు, అందిస్తున్న స్నాక్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు.తరగతి గది లో విద్యార్థుల ను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. పది సంవత్సరాల తరువాత ఎటువంటి ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో , ఆ ఆలోచనకు ఇప్పుడే అంకురార్పణ చేసుకోవాలని అన్నారు .జీవితంలో నిలదొక్కుకొనేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ అని అన్నారు . ప్రణాళిక బద్దంగా చదవి ఉత్తమ ఫలితాలు సాదించాలని సూచించారు . విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదల తో బాగా చదివి ఉన్నత స్థానాలలో నిలబడి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. కష్టపడుతూ ,ఇష్టపడి చదువుకోవాలని అన్నారు . విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థుల్లో ఏర్పడే భయాందోళనలను తొలగించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో ప్రధానంగా నాలుగు రకాల భయాలు ఉంటాయని తల్లిదండ్రుల పట్ల భయం, ఉపాధ్యాయుల పట్ల భయం, చదువు పట్ల భయం, భవిష్యత్ పట్ల భయం ఇవన్నీ వారి ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే కీలక దశ పదో తరగతి అని, ఈ దశలో సరైన మార్గదర్శకం అవసరమని చెప్పారు. అదే విధంగా ప్రతి రోజు ఉదయం వేకప్ కాల్ ద్వారా విద్యా ర్థులను నిద్రలేపి చదువుపై దృష్టి కేంద్రీకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి పై దృష్టి సారించి వారు ఉన్నత మార్కులు సాధించే దిశగా సన్నాహాలు చేయాలని ఇప్పటికే పాఠశాల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీఈఓతన రంగయ్య నాయుడు, ఎం ఈ ఓ ప్రసాద్, తహసీల్దార్ మహ్మద్ ఇక్బాల్, ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.



# పది పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 23మేజర్ న్యూస్):పదవ తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.సోమవారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ 10 వ తరగతి పరీక్షలు నిర్వహణపై విద్యాశాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, వైద్య, సమాచార, పంచాయతి రాజ్, రవాణా, విద్యుత్తు, ఆర్టీసీ, ట్రెజరి, పోస్టల్,  మున్సిపల్ అధికారులతోసమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ  మార్చి 2026లో  పరీక్షలు నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వ పరీక్షల నియంత్రణాధికారి, హైదరాబాద్  జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు 14-03-2026 నుండి 16-04-2026 వరకు ఉదయం 9.30 నుండి 12.30 గంటల వరకు జరుగనున్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని స్పష్టం చేశారు.పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా మరియు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా నిర్వహించేందుకు





అవసరమైన భద్రతా చర్యలు, రవాణా సౌకర్యాలు, వైద్య సదుపాయాలు, విద్యుత్ సరఫరా, ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రత తదితర అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలీస్ బందోబస్తు మధ్య ప్రశ్న, జవాబు పత్రాలు తరలించాలని సూచించారు. జిల్లాలో 45 కేంద్రాల్లో (8157) మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నట్లు తెలిపారు. పర్యవేక్షణకు ఫ్లైయింగ్ స్కాడ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలు మూసి వేయాలని,144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో అత్యవసర సేవలకు వైద్య కేంద్రాలు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని,అలాగే 108 వాహనాలు, ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర వార్డులు సిద్ధంగా ఉంచాలని సూచించారు.విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి అనువుగా అదనపు బస్సులు నడపాలని తెలిపారు.అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్, డీఈవో రాజేశ్వర్, డీఎస్పీ తిరుపతిరావు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్, ఆర్టీసీ,పోస్టల్ తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రజల సమస్యల పరిష్కారానికి వేదికైన ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షత వహించగా అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి,  ఆర్డీవోలు సుమ, ఉమారాణి, డిఎంహెచ్వో డా. సాంబశివరావు, హౌసింగ్ పీడీ శ్రీవాణి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్, ప్రతి దరఖాస్తును స్వయంగా పరిశీలించారు. దరఖాస్తుదారుల సమక్షంలోనే సంబంధిత శాఖాధికారులతో చర్చించి, సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పరిష్కారం, సాధ్యంకాని దరఖాస్తుల విషయంలో సంబంధిత అభ్యర్థులకు స్పష్టమైన కారణాలు తెలియజేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం, బాధ్యతాయుత వ్యవహారం ఉండాలని జిల్లా కలెక్టర్ పునరుద్ఘాటించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 150 దరఖాస్తులు అందగా అందులో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 56, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్కు సంబంధించినవి 38, ఇతర శాఖలకు సంబంధించినవి 56 దరఖాస్తులు



వచ్చాయని కలెక్టర్ తెలిపారు. రెవెన్యూ సంబంధిత సమస్యలు అధికంగా ఉన్నందున, వాటిని సంబంధిత తహసీల్దార్లకు ఎండార్స్ చేస్తూ నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని ఆదేశించారు. వృద్ధులు, సామాజిక సంక్షేమం, పింఛన్లు వంటి అంశాలకు సంబంధించిన దరఖాస్తులను శిశు సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులకు పంపిస్తూ, మానవీయ దృక్పథంతో త్వరిత పరిష్కారం కల్పించాలని సూచించారు. ప్రజావాణి అనంతరం జిల్లాలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్స్ రివిజన్ మ్యాపింగ్ కార్యక్రమంపై తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. భూసంబంధిత రికార్డుల ఖచ్చితత్వం కోసం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేసి, ఎలాంటి పొరపాట్లు లేకుండా గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.  సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి సి ఓ నీరజ, డిబిసిడిఓ పుష్పలత,  వివిధ శాఖల జిల్లా అధికారులు,ప్రజలు  పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం వద్దు

## కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్:ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 44 దరఖాస్తులు స్వీకరించగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యల కోసం ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. వచ్చే ప్రజావాణి నాటికి అన్ని దరఖాస్తులు పూర్తిగా పరిష్కరించాలన్నారు.సమస్యల పరిష్కారం కోసం ప్రజలు దూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వస్తున్నందున అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పర్యవేక్షణ లోపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు వెంటనే మార్క్ అవుట్ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్: మిగిలిపోయిన ఇందిరమ్మ ఇళ్లకు తక్షణమే మార్క్ అవుట్ పూర్తి చేసి, బేస్ లెవెల్ నుంచి రూఫ్ కాంక్రీట్ దశ వరకు పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ, పీఆర్, మున్సిపల్, ఎంపిడివోలతో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, గ్రౌండింగ్, 2బీహెచ్కే గృహాల పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో 4,165 ఇళ్లు మంజూరు కాగా, 58 పూర్తయ్యాయి. మిగిలిన వాటిలో 898 ప్రారంభ దశలో, 582 బేస్ లెవెల్, 1,092 రూఫ్ లెవెల్, 481 రూఫ్ కాంక్రీట్ దశలో ఉండగా, 1,054 ఇళ్లకు మార్క్ అవుట్ చేయాల్సి ఉందని తెలిపారు.లబ్ధిదారులతో సమన్వయం చేసి పనులు గడువులో పూర్తి చేయాలని, నిర్లక్ష్యం సహించబోమని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి నిరుపేదకు గృహం అందించడమే లక్ష్యమన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పీడీ లోకిలాల్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం

### రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మహబూబాబాద్ సూర్య ప్రతినిధి, ఫిబ్రవరి 23మేజర్ న్యూస్):అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.సోమవారం పట్టణంలోని



వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు పరిశీలన నిమిత్తం వచ్చిన ఆయన ఇల్లందు రోడ్డులోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబల్, అన్ని వర్గాల పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా వివిధ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న ఏకైక రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యం అని అన్నారు.ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన నిధులను వారికి కేటాయిస్తూ వారి కాలనీ యువత యువకుల విద్య అభివృద్ధి కోసం అంబేద్కర్ ఓవర్సీస్ పథకం ప్రవేశపెట్టి ఉన్నత చదువుల కోసం విదేశాలకు పంపడం జరుగుతుందని తెలిపారు.ఆర్థికపరంగా ఎదగడానికి చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించి ఉపాధి కల్పించడం జరుగుతుందని అన్నారు.ఎస్సీ,ఎస్టీ కేసుల విచారణ త్వరితగతిన పూర్తి చేసి అర్హులైన వారికి



న్యాయం జరిగేలా ప్రత్యేక చర్యలు చట్టాలు తీసుకోవడం జరుగుతన్నారు. అంతేకాకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ పయనించి, విద్య,ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆయన కోరారు.ముందుగా జిల్లాకు చేరుకున్న చైర్మన్ నుకు మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ అధికారులు శ్రీనివాసరావు, దేశీ రామ్ నాయక్, తదితరులు స్వాగతం పలికారు.పట్టణం లోని 17వ డివిజన్,ఇల్లందు రోడ్డు ఎస్సీ కాలనీ సందర్శించి వారికి ప్రభుత్వ పరంగా అందించిన గృహాలను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి పక్క ఇండ్లు అంతర్గత రోడ్లు కాలనీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రాజేశ్వర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్:10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, వైద్య, సమాచార, పంచాయతి రాజ్, రవాణా, విద్యుత్, ఆర్టీసీ, ట్రెజరీ, పోస్టల్, మున్సిపల్ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ పరీక్షల నియంత్రణాధికారి, హైదరాబాద్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు మార్చి14 నుండి ఏప్రిల్ 16 వరకు





జరుగనున్నట్లు తెలిపారు.జిల్లాలో 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలు పోలీస్ బందోబస్తు మధ్య రవాణా చేయాలని, పర్యవేక్షణకు ఫ్లైయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలు మూసివేసి 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు.పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు వైద్య సదుపాయాలు, 108 వాహనాలు, అత్యవసర మందులు, ప్రధాన ఆసుపత్రిలో ఎమర్జెన్సీ వార్డులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. విద్యార్థుల సౌకర్యార్థం అదనపు బస్సులు నడపాలని, నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని పంచాయతి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఏఎస్పీ నరేష్ కుమార్, డీఈఓ రాజేందర్, వైద్యాధికారి మధుసూదన్, ఆర్టీఓ సంధాని, ఆర్టీసీ డిఎం ఇందు, డిపిఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న ఆదర్శ పాఠశాల

### సైన్స్ టాలెంట్ టెస్ట్ లో ప్రథమ స్థానం గెలిచిన సింగరం దీక్షిత్



నెల్లికుదురు ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులు విజ్ఞాన ప్రతిబలు పెంపొందించుకోవడానికి గైడ్ టీచర్ల ప్రోత్సాహంతో అంచలంచలుగా అభివృద్ధి చెందుతూ ఆదర్శ పాఠశాల జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. సోమవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఎఫ్ పి ఎస్ టి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనిల్ అధ్యక్షతన జరిగిన టాలెంట్ టెస్ట్ లో జిల్లాలోని 18 మండలాల విద్యార్థులు పాల్గొనగా నెల్లికుదురు ఆదర్శ పాఠశాల 9వ తరగతి విద్యార్థి సింగరం దీక్షిత్ ప్రథమ స్థానాన్ని గెలుచుకున్నాడు. జిల్లాస్థాయిలో విజ్ఞాన ప్రతిభ కనబరిచి మండలానికి పేరు తెచ్చిన సింగరం దీక్షిత్ కి మండల విద్యాశాఖ అధికారి రాందాస్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఉపేంద్రరావు అభినందనలు తెలుపుతూ, జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి మరిన్ని పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయిలో నెల్లికుదురు పేరు నిలబెట్టాలని ఆకాంక్షించారు. ఈ పోటీలలో విద్యార్థుల వెంట మండల ఇంచార్జ్ గైడ్ టీచర్ బేతమల్ల బిక్షపతి, గైడ్ టీచర్ జ్యోతి పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి



హనుమకొండ, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, ఇతర అధికారులతో కలిసి వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు 165 వినతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. సమాచార హక్కు చట్టం కింద అడిగిన సమాచారాన్ని పి ఐ ఓ లు ఇవ్వాలని తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టానికి సంబంధించిన దరఖాస్తులు కూడా పెండింగ్ లో ఉండకుండా చర్యలు చేపట్టాలన్నారు. సమాచార హక్కు చట్టం దరఖాస్తులను పబ్లిక్ డోమైన్ లో పెట్టాలన్నారు. సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, సిపిఓ సత్యనారాయణరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు , ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శవాలను తీసుకెళ్లడానికి దారేది



**దశాబ్దాలుగా వెంగళరావుపేట గ్రామంలో చోటు చేసుకుంటున్నటువంటి అవమానీయమైన సంఘటనలు**

**శవాలను కూడా పోనీయకుండా ఉప్పేడు పాయకు దారి మూసివేత**

**గ్రామస్తుల ఆవేదన పట్టింపు లేని అధికారుల నిర్లక్ష్యంపై ప్రశ్నలు**

వెంకటాపురం నూగూరు ఫిబ్రవరి 23 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా,వెంకటాపురం మండలం, ఉప్పేడు - వీరాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని వెంగళరావుపేట గ్రామంలో ఉప్పెడు పాయకు శవాలను తీసుకువెళ్లే దారిని సైతం కబ్జా చేసి పూర్తిగా మూసివేస్తూ కొందరు వ్యక్తులు మిర్చి తోటను అడ్డంగా వేసిన ఘటన గ్రామంలో తీవ్ర ఉద్రిక్తతకు దారి తీస్తోంది.గ్రామస్తుల కథనం ప్రకారం.ఈ దారి తాతలు ముత్తాతల కాలం నుంచి ఉప్పెడు పాయకు వెళ్లేందుకు ఉపయోగంలో ఉంది. అయినప్పటికీ, అక్రమంగా దారిని మూసివేసి పంట సాగు చేయడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.గతంలో ఇదే తరహా ఘటన చోటుచేసుకున్నప్పుడు పత్రికలకు స్టేట్మెంట్ ఇవ్వగా, ప్రజా జ్యోతి విలేకర్ స్పందించి ఎమ్మార్వో గారితో మాట్లాడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆ సమయంలో అప్పటి ఎమ్మార్వో రాజయ్య గారు వెంటనే మండల సర్వేయర్ను పంపించగా, సర్వే నిర్వహించి గ్రామస్తులతో కలిసి ఫోటోలు కూడా తీశారు. ఈ నేపథ్యంలో దారి అడ్డంగా వేసిన వ్యక్తికి నోటీసులు కూడా జారీ చేసినట్లు గ్రామస్తులు వెల్లడించారు.అయితే, మళ్లీ అదే రీతిలో నిన్న దారి మూసివేయడంతో గ్రామస్తులు నిన్న వెంకటాపురం పోలీస్ స్టేషన్కు వెళ్లి ఎస్ఐ గారితో మాట్లాడగా ఎలాంటి గొడవలు పెట్టుకోకుండా మామూలుగా వెళ్లండి అని పోలీసులు సూచించినట్లు గ్రామస్తులు తెలిపారు.దారిని వెంటనే పునరుద్ధరించడంతో పాటు సమాధుల స్థలం కేటాయించి శాశ్వత పరిష్కారం చేసి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని కోరుతూ, మీడియా మిత్రులందరూ తమకు అండగా నిలవాలని వెంగళరావుపేట గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# పసికందును చంపిన వారిపై చర్యలు తీసుకోవాలి

**ఆర్టీఐ జిల్లా కన్వీనర్ వెంకటేశ్వర్లు గౌడ్, కోకన్వీనర్ కుమార్ యాదవ్**




మల్హర్, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య : నాగర్ కర్నులు జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కుటుంబంపై దాడిచేసి,పసికందును చంపిన హంతకులను వెంటనే అరేస్ట్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యునైటెడ్ ఫోరమ్ పర్ ఆర్టీఐ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,కో కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మా ట్లాడారు కులవివక్షకు గురైన చాకలి కుటుంబం ,అగ్రకుల బలుపుకు,రెండు నెలల పసికందు ప్రాణాన్నీ బలిగొన్నారని ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. ప్రపంచం సాంకేతిక పరిజ్ఞానంతో దూసుకుపోతుంటే కుమ్మెర గ్రామంలో దేవుని గుడిలోకి వస్తావా,మా దేవుని దర్శించుకుంటావా,సాకలి దాన అంటూ దుర్భషలాడి,చిత్రహింసలు పెట్టి,రెండు నెలల పసి గుడ్డును కసాయి కాలుతో తన్నితే క్షణంలో అక్కడే ప్రాణం విడిచిన పసిబిడ్డ తనువు చాలించిందన్నారు. దాడికి పాల్పడ్డ దోషులను శిక్షించేదాకా వామపక్షాలు, బిసి,దళిత బహుజన సంఘాలు,ప్రజా సంఘాలు, మానవతావాదులు ఏకం కావాలని పిలుపునిచ్చారు.

# బాధిత కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా సరుకుల పంపిణీ

రాయపర్తి ఫిబ్రవరి23 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన చిన్నపాక సాయిలు,చిన్నపాక బిక్షం,తాండాల హనుమంత్,కత్తి సత్తెమ్మ,సూర సాయమ్మ ఇటీవల అనారోగ్యాలతో మరణించగా సోమవారం బాధిత కుటుంబాలను ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరు పాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి ఒక్కొక్క కుటుంబాన్ని 50 కేజీల బియ్యం నిత్యావసర వస్తువులను అందజేశారు. వారి కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మండల పార్టీ నాయకులు లేతాకుల రంగా రెడ్డి, గజవెల్లి ప్రసాద్, కోలా సంపత్,సర్పంచ్ చిన్నపాక రజిత రాంబాబు,గ్రామ పార్టీ అధ్యక్షులు పోతుల కొమురుమళ్ళు,ఉప సర్పంచ్ చీకటి కర్ణాకర్,పయ్యాల కొమురుమళ్ళు, వేణు, సామ్రాట్, వెంకటలక్ష్మి, చిన్నపాక శ్రీనివాస్, రాపాక మురళి, తాళ్లపెల్లి భరత్, సందీప్, సుధీర్, పోలేపల్లి ఉప్పలయ్య,తదితరులు పాల్గొన్నారు.



# రవీందర్‌రావును మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్ దేవేందర్



వర్ధన్నపేట ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య: వర్ధన్నపేట మునిసిపలిటి పరిధిలోని 6వ వార్డు కౌన్సిలర్ మాలోతు దేవేందర్ సోమవారం టెస్కాబ్ మాజీ చైర్మన్ మార్నేని రవీందర్రావును ఐనవోలు మండల కేంద్రంలోని తన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్నేని రవీందర్రావు 6వ వార్డు ఇంచార్జీగా బాధ్యతలు తీసుకోని అహర్నిశలు కృషి తనను గెలిపించారని దేవేందర్ కృతజ్ఞతాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జేత్యా నాయక్, లచ్చిరాం, వెంకన్న, చందులాల్, రవి, యాకుబ్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి బిల్డింగ్ కి భూమి పూజ చేసిన ఏఎంసి డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు



టేకుమట్ల ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ బిల్డింగ్ కి భూమి పూజ చేసిన చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపెల్లి కిరణ్ రావు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ కి 12 లక్షల నిధులు కేటాయించినందుకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు మరిన్ని నిధులు తెచ్చి మన గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందా అని తెలిపారు ఈ కార్యక్రమంలో సుబ్బక్క పల్లి సర్పంచ్ బొడ్డు రాజేందర్, పంచాయతీరాజ్ ఏఈ మానసా రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి బొట్ల అనిల్, వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ రాచమల్ల సంపత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు తోట మొండయ్య ఉపాధ్యక్షులు సముద్రాల తిరుపతి కాంగ్రెస్ నాయకులు పం తాటి తిరుపతి నల్ల సారయ్య రేణిగుంట్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# పెద్దతూండ్ల లో గ్రామ సభ



మల్హర్, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య : మల్హర్ రావు మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో సోమవారం సర్పంచ్ బండారి నర్సింగం అధ్యక్షతన గ్రామసభ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. గ్రామంలో సమస్యలతో పాటు రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెంచాల సతీష్, ఉప సర్పంచ్ తాళ్ళ రవీందర్, వార్డు సభ్యులు బండ విష్ణువర్ధన్, రాజమౌళి, సమ్మక్క, తాటికొండ కేశవచారి, జంబోజు సంధ్యారాణి, శ్రీవాణి, అంగన్వాడీ టీచర్స్, సిఏ, విఓఏలు, ప్రజలు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి



భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్: భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని వీడియో కాన్ఫరెన్స్ లో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అన్నారు. గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ సోమవారం హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలని ఆమె ఆదేశించారు. వి.ఐ.పి ఘాట్లు, పుష్కర ఘాట్ల అభివృద్ధి, తాత్కాలిక స్నాన ఘాట్ల ఏర్పాటు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, వైద్య శిబిరాల ఏర్పాటు వంటి అంశాలపై జిల్లా వారీ ప్రణాళికలు సిద్ధం చేసి, నిర్దిష్ట గడువుల్లో పనులు పూర్తి

**వీడియో కాన్ఫరెన్స్ లో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఉన్నత స్థాయి సమీక్ష**



చేయాలని సూచించారు.భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ స్థలాల గుర్తింపు, సీసీ కెమెరాల ఏర్పాటు, పోలీస్ బందోబస్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. లక్షలాది మంది భక్తులు పుణ్యస్నానాల కోసం కాళేశ్వరంకు రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.దేవాలయాల్లో దర్శన వ్యవస్థ, క్యూలైన్ నిర్వహణ,



ప్రత్యేక పూజల ప్రణాళికతో పాటు భక్తులకు అవసరమైన సమాచారం విస్తృతంగా ప్రచారం చేయాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ నిషేధం, ఘాట్ల పరిశుభ్రత వంటి చర్యలు కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.ఐడీఓసీ కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లాలో చేపట్టనున్న ఏర్పాట్లను వివరించారు. అన్ని శాఖల సమన్వయంతో పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయలక్ష్మితో పాటు ఇరిగేషన్, వైద్య, సమాచార, మిషన్ భగీరథ, దేవాదాయ, పంచాయతి రాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




## గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్ల ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

### దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్




ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్): గోదావరి పుష్కరాలకు అవసరమైన ఏర్పాట్లకు సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గోదావరి నది తీరం గల జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో గోదావరి పుష్కర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ రాష్ట్రంలో గోదావరి నది తీరంలో జరగనున్న పుష్కరాల సంబంధిత ఏర్పాట్లపై పూర్తి స్థాయిలో నివేదికలు తయారు చేసి సమర్పించాలని తెలిపారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పారిశుధ్యం, త్రాగునీరు, వైద్యశిబిరాల ఏర్పాటు, గజ ఈతగాళ్ల ఏర్పాటు, బందోబస్తు ఇతర పూర్తి స్థాయి సదుపాయాలు కల్పించే దిశగా ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో గోదావరి పుష్కరాలు నిర్వహించడానికి చేయవలసిన ఏర్పాట్లను, సంబంధించిన అంశాలపై నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గోదావరి పుష్కరాలు ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా నిర్వహించడం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో మొత్తం నాలుగు పుష్కర ఘాట్లలను మంగపేట, ముళ్ళ కట్ట, రామన్నగూడెం, అంకన్నగూడెం పుష్కర ఘాట్ లను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ప్రతి పుష్కర ఘాట్ వద్ద భక్తులకు త్రాగునీరు మరుగుదొడ్లు పార్కింగ్ విద్యుత్ దీపాల ఏర్పాటు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి దేవాదుల పర్యటనతో స్థానిక ప్రజలకు ఎలాంటి లాభం లేదు

ములుగు, సూర్యప్రతినిధి ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్): నీళ్లు, నిధుల కోసమే తెలంగాణను కొట్లాడి తెచ్చుకుందని బి.ఆర్. ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ములుగు జిల్లాలోని దేవాదుల ప్రాజెక్టును సందర్శించిన సందర్భంలో నాగజ్యోతి సోమవారం విలేకరితో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవాదుల పర్యటన నేపథ్యంలో స్థానిక ప్రజలకు ఎలాంటి లాభం లేదని అర్థమైందని అన్నారు. పర్యటనల పేరుతో ప్రజాధనాన్ని వృధా చేయడమే తప్ప స్థానిక ప్రజలకు ఎలాంటి లాభం జరగడంలేదని అన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్ రెడ్డి ఇప్పటికే మూడుసార్లు దేవాదుల ప్రాజెక్టును సందర్శించారని, అయినప్పటికీ ఎలాంటి అభివృద్ధి కల్పించడం లేదని ఆమె ఆరోపించారు. కెసిఆర్ హయాంలోనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందిందని అన్నారు. ముఖ్యంగా ములుగు ప్రాంత అభివృద్ధి కోసం కేసీఆర్ ములుగును జిల్లా చేయడంతో పాటు గ్రామాల అభివృద్ధి కోసం అనేక నిధులు విడుదల చేసి ఈ ప్రాంతా అభివృద్ధికి కృషి చేశాడని ఆమె పేర్కొన్నారు. అలాంటి కెసిఆర్ ను విమర్శించే అర్హత కూడా రేవంత్ రెడ్డికి లేదని నాగజ్యోతి ఉన్నారు. దేవాదుల ప్రాజెక్టును మూడుసార్లు సందర్శించిన రేవంత్ రెడ్డి ఇక్కడ జరిగిన అభివృద్ధి ఏమిటో బహిరంగ చర్చకు రావాలని ఆమె సవాల్ విసిరారు. ములుగు ఏజెన్సీ ప్రాంతంలోని ఏటునాగారం, మంగపేట, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాలను స్థానిక మంత్రి సీతక్క ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని ఆరోపించారు. టిఆర్ఎస్ హయాంలోనే ఆయా మండలాల్లో అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుంచి నేటి వరకు సీతక్క ఆ ఐదు మండలాల్లో ఎలాంటి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయలేదని ఆరోపించారు. మంత్రి సీతక్కకు పంచాయతీరాజ్ శాఖ కన్నా పర్యాటకశాఖ కేటాయిస్తే బాగుంటుందని నాగజ్యోతి ఎద్దేవా చేశారు. ములుగు జిల్లా ప్రజల పట్ల సీతక్క కపట ప్రేమను ప్రదర్శిస్తున్నారని, అది ప్రజలు గమనిస్తూనే ఉన్నారని ఆమె అన్నారు. రేవంత్ రెడ్డి దేవాదుల పర్యటనలో భాగంగా మంత్రి సీతక్క కలుగజేసుకొని ఏజెన్సీలోని ఐదు మండలాలకు మనం ఎలాంటి సహాయ, సహకారాలు అందించలేదని సీఎం రేవంత్ రెడ్డికి తెలియజేయటాన్ని మనం ఏ విధంగా అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్కు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతానని, కాంగ్రెస్ పార్టీ అవినీతి అక్రమాలను ప్రజల ముందుకు తీసుకెళ్తానని ఆమె పేర్కొన్నారు. గంగారం, కొత్తగూడ మండలాలకు పాకాల లో లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగునీటిని అందించాలని నాగజ్యోతి డిమాండ్ చేశారు. గంగారం, కొత్తగూడ



మండలాల్లో సాగునీటి కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రామప్ప చెరువులో ఎలాగైతే దేవాదుల నీటిని లిఫ్ట్ ద్వారా విడుదల చేస్తున్నారో... అలాగే మరో లిఫ్ట్ పాకాల లో ఏర్పాటు చేసి గంగారం, కొత్తగూడ మండలాలకు సాగు నీటిని అందించాలని ఆమె డిమాండ్ చేశారు.అలాగే ఏటూరునాగారం, మంగపేట, తాడువాయి మండలాలకు కన్నాయిగూడెము మండలంలోని తుపాకులగూడెం సమ్మక్క బ్యారేజ్ నుంచి కాలువల ద్వారా సాగునీటిని అందించాలని ఆమె డిమాండ్ చేశారు. కాల్వ ద్వారా సాగునీటి అందించడం వీలుకాకుంటే లిఫ్ట్ ఏర్పాటు చేసి దాని ద్వారా రైతులకు సాగు నీటిని అందించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్వార్థ రాజకీయాలను అవలంబిస్తుందని నాగజ్యోతి అన్నారు. 6,000 వేల కోట్లతో ప్రారంభించిన దేవాదుల ప్రాజెక్టు పనుల్లో కమిషన్ల కోసమే ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం 18,500 వేల కోట్లకు అంచనా విలువను పెంచడం జరిగిందని ఆమె ఆరోపించారు. సమ్మక్క బ్యారేజ్ ద్వారా ఈ ప్రాంత ప్రజలకు,రైతులకు త్రాగునీరు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, కుడుములు లక్ష్మీనారాయణ, లకవత్ నరసింహనాయక్, పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, ఆకుతోట చంద్రమౌళి, మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, కోగిల మహేష్, కౌన్సిలర్లు బైకని సునీత ఓదెలు, గోనెల భారత్, కోగిల లక్ష్మీ, బైకని అనూష సాగర్, మాజీ ఎంపీటీసీలు గొర్రె సమ్మయ్య, పోరిక విజయరాం నాయక్,మాచర్ల ప్రభాకర్, అజ్మీరా చందూలాల్ అనుముల సురేష్, మాజీ సర్పంచ్ గండి కుమార్, సర్పంచులు బానోతు సీతారాం, ఉప సర్పంచ్ అన్న తిరుపతి, పార్టీ నాయకులు కాకి పురుషోత్తం, గరిగ రఘు, ముంజల బిక్షపతి, చెదర సంతోష్, చల్లగురువుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల అక్రమ అరెస్టులు దుర్మార్గము

## ప్రజా పాలన అంటే

## సిఐటియు జిల్లా మాజీ అధ్యక్షులు ఎండి దావూద్



ఏటూరునాగారం. ఫిబ్రవరి 23.మేజర్ న్యూస్ సూర్య: ఆశ వర్కర్లకు ఎన్నికల ముందు ఇచ్చిన ఫిక్స్డ్ వేతనం 18 వేల రూపాయలు చెల్లిస్తామని. హెల్త్ కార్డులు. ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని ముఖ్యమైన డిమాండ్లు ఇవేకాక అనేక హామీలు ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీలను అమలు చేయని ప్రభుత్వ పెద్దల్ని అరెస్ట్ చేయాలని దావూద్ ప్రభుత్వంపై మండిపడ్డారు.ఇచ్చిన హామీలు అమలు చేయమని అనేక ప్రయత్నాలు చేసి అమలు గాని పక్షంలోనే కదా శాంతియుతంగా. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలియ జేసేది. అలాంటి సందర్భం లో ముందస్తు అరెస్టులు. ఏ బూర్జువ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న ఈ విధంగానే పోలీసులను పావులుగా వాడుకొని అక్రమ అరెస్టులు చేయించడం ప్రజాస్వామ్యమా. రాచరిక వ్యవస్థన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలనే కదా! అడిగేది న్యాయమైన కోరికలే కదా! గొంతెమ్మ కోరికలు ఏమి కాదు కదా! అలాంటప్పుడు దమ్మున్న ప్రభుత్వం అయితే ఇచ్చిన హామీలను అమలు చేయాలి తప్ప మహిళలని కూడా చూడకుండా ఇండ్లల్లకు వెళ్లి వాహనాల్లో పోలీస్ స్టేషన్కు తీసుకురావడం ఎంత దుర్మార్గపు చర్యనో ఒక్కసారి అర్థం చేసుకోవాలని ప్రభుత్వానికి హితవు పలికాడు.ఈ రోజున ఆరోగ్య శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వం దృష్టికి ఇచ్చిన హామీలను గుర్తుచేయాలని ఎంతో వ్యాయా ప్రయోసాలకు ఓర్చి బయలుదేరితే ఎక్కడికక్కడే అరెస్టులు చేసి అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఒక రబ్బరు బంతిని ఎంత గట్టిగా భూమికి వేసి కొడితే అంత ఎత్తుకు లేస్తుందని కార్మికుల్ని. కర్షకుల్ని రెచ్చగొడితే హామీలు అమలు అయ్యేవరకు ఎంతటి నిర్బంధానైనా తట్టుకొని పోరాటాలు ఉద్ధృతం చేస్తారని వెంటనే ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ఇప్పటికైనా సమస్యల పైన చర్చలు జరిపి ఆశలకు ప్రత్యేకంగా బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని దావూద్ డిమాండ్ చేశారు.

# వాజేడు నాగారం ప్రాథమిక పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం

## మండల విద్యాశాఖ అధికారిని ప్రశంసించిన కోఆర్డినేటర్లు

వాజేడు ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య; మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారం నందు వాజేడు నాగారం ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఫౌండేషనల్ లిటరసి అండ్ న్యూమరసి మరియు ఫౌండేషన్ లిటరసీ స్టడీ అనే అంశాలపై ఉపాధ్యాయులు చర్చించారు.రెండవ తరగతి మరియు మూడవ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రాథమిక అక్షరాస్యత చదవడం రాయడం మరియు గణిత సంఖ్యా జ్ఞానం మొదలగు విషయాలపై చర్చించారు. ఈ సమావేశాన్ని జిల్లా విద్యాశాఖ అకాడమిక్ క్వాలిటీ కో - ఆర్డినేటర్ -1 బి.శ్యామ్ సుందర్ రెడ్డి క్వాలిటీ కో ఆర్డినేటర్ - 4 గుళ్ల పెల్లి సాంబయ్య,





ఉల్లాస్ కో-ఆర్డినేటర్ పీర్ల కృష్ణబాబులు పర్యవేక్షించి పలు సూచనలు చేశారు.ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఆంగ్ల భాషలో ఉచ్చారణ, రాత నైపుణ్యాలను పెంపొందించుటకు ఉపాధ్యాయులు ప్రాథమిక స్థాయి నుండే కృషి చేయాలని అన్నారు.మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వర రావు విద్యా పర్యవేక్షణ మండల ఉపాధ్యాయుల హాజరు శాతం, పని తీరు ఉత్తమ స్థాయిలో ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తేజ వెంకటేశ్వరరావు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు ఆనందరావు రిసోర్సు పర్సన్స్ బోదేబోయిన జయేందర్ , సయ్యద్ అలీముద్దీన్ ఖాద్రి,సీఆర్పీ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించాలి

## కొయ్యూరు ఎస్ఐ 2 రజన్ కుమార్

మల్హర్, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య : ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు పాటించాలని కొయ్యూరు ఎస్ఐ 2 రజన్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలంలోని మల్లారం గ్రామంలోని ప్రదాన కూడలిలో ప్రజలకు, యువతకు రోడ్డు భద్రత నియమాల పై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, వేగ పరిమితులకు లోబడి డ్రైవింగ్ చేయడం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపరాదని అన్నారు. డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడవద్దని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# సురక్షిత ప్రయాణాన్ని ప్రోత్సహించడమే లక్ష్యం

## గీసుకొండ సీఐ - డి.విశ్వేశ్వర్

గీసుగొండ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): రోడ్డు ప్రమాదాలను తగ్గించి సురక్షిత ప్రయాణాలను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో 'అరైవ్- అలైవ్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని గీసుగొండ సీఐ డి.విశ్వేశ్వర్ తెలిపారు.సోమవారం మండలంలోని మచ్చాపూర్ గ్రామంలో గీసుగొండ పోలీసుల ఆధ్వర్యంలో'అరైవ్ అలైవ్' రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సీఐ విశ్వేశ్వర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన పెంచేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి 16వ విడత సామాజిక తనిఖీలు

రాయపర్తి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను మండలంలో 16వ విడత సామాజిక తనిఖీ బృందం నేటి నుండి మూడు దశలలో 13 టీములుగా ఏర్పడి తనిఖీలు నిర్వహిస్తాయని ఎంపిడిఓ కిషన్ తెలిపారు సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఆయన మాట్లాడుతూ తేదీ 2024 ఏప్రిల్ ఒకటి నుండి 2025 మార్చి 31 వరకు మూడు కోట్ల 72 లక్షల రూపాయల కూలీల వేతనాలు మరియు సామాగ్రి ఖర్చులు 26 లక్షల మొత్తము నాలుగు కోట్ల 42 లక్షల ఏడు వేల రూపాయలతో చేపట్టిన పనులను పరిశీలించి తనిఖీ బృందం గ్రామాలను సందర్శించి సామాజిక తనిఖీ నిర్వహించడం జరుగుతుంది అని ఈ సామాజిక తనిఖీలను ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు విజయవంతం చేయాలని ఆయన కోరారుమొదటి విడత గ్రామాలు తేదీ 24, 25,26 కొండాపూర్, జింకురాం తండా, పెరికేడు, తిరుమలాయపల్లి, ఔసలకుంట తండా, బందనపల్లి, బురహాన్ పల్లి, జయరాం తండా, కొండూరు, కొత్తూరు,శివరాంపురం, కాట్రపల్లి, కొలను పల్లి, రెండవ విడత గ్రామాలు తేదీ 27 .28. 01 దుబ్బ తండా, జగన్నాథపల్లి, ఉకల్లు, కిష్టాపురం, వాంకుడోత్ తండా, గణేష్ కుంట తండా, గన్నారం, మహబూబ్నగర్, రాగన్న గూడెం, పన్యా నాయక్ తండ, కేశవాపూర్, ఆరెగూడెం, జయరాం తండా కె, మూడవ విడత గ్రామాలు తేదీ: మార్చి 2, 3, 4 బాలాజీ తండా, బాలు నాయక్ తండా, జయరాం తండా ఎస్, రాయపర్తి,సన్నూరు, వెంకటేశ్వర పల్లి,పోతిరెడ్డిపల్లి, మైలారం,ఎర్రకుంట తండా, గట్టికల్లు, మురిపిరాల, పన్యా నాయక్ తండ, పానిష్ తండా లలో జరుగుతాయని తెలిపారు ఈ తనిఖీలను గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు అందరూ సామాజిక తనిఖీ కి సహకరించి విజయవంతం చేయగలరని కోరారు

# గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి

## ఎంపీడీఓ - వి.క్రిష్ణవేణి



గీసుగొండ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య)నూతంగా ఎన్నికైన ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు గ్రామ పంచాయితీ పాలనా,చట్టాల అమలు, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకొనుటకు ప్రణాలికల రూపకల్పనకు ప్రభుత్వం కల్పిస్తున్న అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని గీసుకొండ ఎంపీడీఓ వెన్న క్రిష్ణ వేణి అన్నారు.గీసుకొండ మండల పరిషత్ కార్యాలయములో రెండవ విడత వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవటానికి సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు సభ్యులు సమన్వయౌ పని చేయాలన్నారు.10 గ్రామాలకు చెందిన 94 మంది వార్డు సభ్యుల కు శిక్షణ ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమములో ఎంపీఓ పాక శ్రీనివాస్ లు,సూపర్ డెంట్ కమలాకర్,టి ఓ టి లు శంకర్ రావు,శ్రీధర్,సందీప్,రాజ్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ షాజహాన్ వివిధ గ్రామాల ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సాంకేతిక విజ్ఞానంతో పోటీపడాలి

## ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి




ములుగు క్రైమ్, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య : నేటి సమాజంలోని విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న శాస్త్ర, సాంకేతిక విజ్ఞానంతో పోటీపడి సంపూర్ణ అవగాహనతో భారత దేశ సాంకేతిక, విజ్ఞాన అభివృ ద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ములుగు బాలుర ఉన్నత పాఠశాలలో ములుగు జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం అధ్యక్షుడు శిరుప సతీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన జిల్లా సైన్స్ టాలెంట్ టెస్ట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులు సమాజంలో దినదినం అభివృద్ధి చెందుతున్న శాస్త్ర సాంకేతిక విజ్ఞానంతో పోటీపడి ఇంకా మెరుగైన విజ్ఞానంతో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని, పాఠశాలల్లో వివిధ స్థాయిలో నిర్వహించబడుతున్న అనేక రకాల పోటీ పరీక్షల్లో పాల్గొని విజేతలుగా నిలవాలని పేర్కొన్నారు. జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ సందర్భంగా ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ములుగు జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో స్టీల్ ప్లేట్లు విద్యార్థులకు అందించడం చాలా అభినందనీయమని, ఆయన ఫిజికల్ సైన్స్ ఫోరం ములుగు జిల్లా బాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులందరూ సమాజంలో ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అమలు చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ సైన్స్ అనేది అన్ని సబ్జెక్టులకు సంబంధం కలిగి ఉంటుందని, అన్ని రకాల సబ్జెక్టులతో సహ సంబంధం కలిగి ఉన్న సైన్స్ ని విద్యార్థులు అవగాహనతో చదివి జీవితంలో ఉన్నత స్థానంలో నిలవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ లో జిల్లాస్థాయిలో ప్రథమ స్థానంలో బండారుపల్లి ఆదర్శ పాఠశాల చెందిన శివ ప్రసాద్, ద్వితీయ స్థానంలో ఇదే పాఠశాలకు చెందిన హర్షిత, మంగపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మహమ్మద్ ఆఫ్సియాలు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. ముగింపు సమావేశంలో విజేతలకు సర్టిఫికెట్లు, సైన్స్ పుస్తకాలు, స్టీల్ ప్లేట్లు ములుగు జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవరపు శ్రీధర్, కోశాధికారి బోదెబోయిన జయరాం, స్థానిక పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు క్యాతం రాజేందర్, ఇతర పాఠశాలల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు




## జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్

భూపాలపల్లి సూర్యప్రతినిధి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్:పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ అన్నారు.ఎస్సెస్సీ పబ్లిక్ పరీక్షల నిర్వహణపై ఐడీఓసీ కార్యాలయంలో డీఈఓ రాజేందర్ అధ్యక్షతన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, సి సెంటర్ల కస్టోడియన్లు, రూట్ అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. జిల్లాలో ఈ సంవత్సరం మొత్తం 3,544 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని అందులో 1,701 మంది బాలురు, 1,843 మంది బాలికలు ఉన్నారని. జిల్లాలో 20 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు డీఈఓ తెలిపారు. ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్లు నియమించగా, ప్రశ్నపత్రాల భద్రత కోసం 3 సి-సెంటర్ కస్టోడియన్లు నియమించినట్లు చెప్పారు.మార్చి 14 నుంచి ప్రారంభమయ్యే పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించబడతాయని తెలిపారు. విధుల్లో ఉన్న సిబ్బంది పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్లు వినియోగించరాదని స్పష్టం చేశారు.పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తాగునీరు, విద్యుత్, సీసీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో పరీక్షల నియంత్రణ అధికారి రమేష్, మండల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పసిపాప మృతికి కారకులపై చర్యలు తీసుకోవాలి



చిట్యాల, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్: నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో పసిపాప మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు పుల్ల మల్లయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అయన మాట్లాడుతూ నాగూర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామం లో సంఘటన జరిగి 5 రోజులు కావస్తున్న ఇంత వరకు నిందితులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోకపోవడం బాదకరమన్నారు. చాకలి కులస్తులతో పాటు దళిత మహిళపై చేసిన దాడిలో రెండు నెలల పసిపాపను తన్ని చంపారని పసిపాప మౌనిక కుటుంబానికి 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు జన్నె యుగేందర్, నాయకుడు పాముకుంట్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎన్ పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం



ఏటూరునాగారం. ఫిబ్రవరి 23.మేజర్ న్యూస్ సూర్య : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం సోమవారం రోజున స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ , తెలంగాణ మరియు స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో ఫీల్ ఇన్వెస్టిగేటర్లకు ములుగు జిల్లా స్థాయి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి గాను పాఠశాల స్థాయిలోని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించుటకు గాను 54 మంది ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం విద్యార్థులను ఎంపిక చేసి వారికి వారి వారి మండలాలలోని పాఠశాలలను కేటాయించి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏ. ఎమ్. ఓ. శ్యామ్ సుందర్ రెడ్డి అధ్యక్షత వహించి ఫీల్ ఇన్వెస్టిగేటర్లకు తగు సూచనలు చేశారు. ఆ తదనంతరం విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి వచ్చిన రిసోర్స్ పర్సన్ జి. శివ ప్రసాద్ మరియు శ్రీష లు విద్యార్థులకు స్కూలు సందర్శన సమయంలో వారు అనుసరించే విధానాలపై శిక్షణను ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత వారికి నమూనా టాస్క్ సీట్లు ఇచ్చి సాధన చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సమన్వయకర్త సాంబయ్య , కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రేణుక ఉల్లాస సమన్వయకర్త కృష్ణబాబు, డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త సిహెచ్ వెంకటయ్య మరియు అధ్యాపకులు నవీన్, జ్యోతి, ఫాతిమా తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఉస్మానియా యూనివర్సిటీ నుంచి

## డాక్టరేట్ అందుకున్న కామ రమ్య

### తాడిచెర్ల నివాసి డాక్టరేట్ పట్టా పొందడం పట్ల హర్షం



మల్హార్, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన కామ రమ్యకు ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. భౌతిక శాస్త్ర విభాగంలో ''ఇన్వెస్టిగేషన్ ఆఫ్ ద ఎఫెక్ట్ ఆఫ్ అయాన్ రెడీ అండ్ సైజ్ వేరియన్స్ పారామీటర్ ఆన్ మాగ్నెటిక్, ఎలక్ట్రిక్ అండ్ థర్మ్ పవర్ బిహేవియర్ ఆఫ్ లాంథనమ్ స్ట్రాన్షియం మాంగనేట్స్'' అనే అంశంపై పరిశోధన చేసి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వై కళ్యాణ లక్ష్మి ఆధ్వర్యంలో థీసీస్ సమర్పించారు. మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన 7వ వార్డు సభ్యులు కామ బాపు - సత్యవతి దంపతుల ప్రథమ సంతానమైన రమ్య ఎంఎస్సీ ఫిజిక్స్ అనంతరం సి ఎస్ ఐ ఆర్ - నెట్, టీజీ - సెట్, గెట్ లో ఉత్తీర్ణత సాధించి అనంతరం పీహెచ్డీ లో ప్రవేశం పొందారు. తాడిచెర్ల గ్రామ నివాసికి ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా అందుకోవడం పట్ల తల్లి తండ్రులు, గ్రామస్తులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# జిల్లా కలెక్టర్, ఎస్పీ లను కలిసిన ములుగు మున్సిపల్ చైర్మన్





ములుగు క్రైమ్, ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్ సూర్య ): రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసిన ములుగు మున్సిపల్ చైర్ పర్సన్ చింతానిప్పుల చంద్రకళ బిక్షపతి. నూతన మున్సిపల్ అభివృద్ధికి కలెక్టర్ సహాయ సహకారాలు అందించాలని ములుగు మున్సిపల్ పాలకవర్గం కోరినారు. ఈ కార్యక్రమంలో ములుగు మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్ రియాజ్ 3వ వార్డ్ కౌన్సిలర్ యాసం వసంత రవి, 4వ వార్డ్ కౌన్సిలర్ గుంటోజు పావని నిరంజన్, 5వ వార్డ్ కౌన్సిలర్ గుగ్గిళ్ళ దివ్య సుజన్, 8వ వార్డ్ కౌన్సిలర్ నల్లెల స్వాతి భరత్, 10వ వార్డ్ కౌన్సిలర్ గజ్జల సుస్మిత, 11వ వార్డ్ కౌన్సిలర్ కేశెట్టి నవీన్, 16వ వార్డ్ కౌన్సిలర్ ఎండి కుతుబుద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు

### తాడ్వాయి దత్తత మండల అభివృద్ధిని తుంగలో తొక్కిన నాగజ్యోతి

### సీఎం రేవంత్ రెడ్డి ,మంత్రి సీతక్క ను విమర్శించే స్థాయి నీకు లేదు

### మేడారం జాతర ట్రస్ట్ బోర్డ్ చైర్ పర్సన్ ఇర్ప సుకన్య సునీల్ దొర డిమాండ్



తాడ్వాయి ఫిబ్రవరి 23మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా అభివృద్ధిని చూసి ఓర్వలేకనే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క పై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని మేడారం జాతర ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఇర్ప సుకన్య సునీల్ దొర అన్నారు.సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివారం దేవాదుల ఎత్తిపోతల పనులను చూసేందుకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల బృందాన్ని టిఆర్ఎస్ మాజీ జడ్పీ చైర్ పర్సన్ నియేజకవర్గ ఇన్చార్జి నాగజ్యోతి విమర్శించడం సరి అయింది కాదని మేడారంను మరింత అభివృధి చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.ములుగు నియోజక వర్గపార్టీ ఇంచార్జీ బడే నాగజ్యోతి మతి భ్రమించి మాట్లాడుతున్నారు. కమీషన్ల కొరకు కక్కుర్తి పడేది బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ పాలనలో ప్రజలు విసిగిపోయి పక్కకు పెడితే ఫాం హౌస్ లో పడుకుంటున్నారు.బిఆర్ ఎస్ హాయంలో తాడ్వాయి మండలాన్ని దత్తత తీసుకున్న ఎర్రబెల్లి దయాకర్ తట్టెడు మట్టి పోసిన దాకలు లేవు.బడే నాగజ్యోతి జెడ్పీ చైర్మన్ గా వైస్ చైర్మన్ గా ఉన్నప్పుడు మండలాన్ని ఏం అభివృధి చేశారో ప్రజలకు వివరించాలి.రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా కూడ కాంగ్రెస్ పార్టీ కే ప్రజలు పట్టం కడుతున్నారు. గతంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కి బుద్ధి చెప్పిన కూడ ఇంకా అసత్యపు ప్రచారం చేయడం హేయమైన చర్య మంత్రి సీతక్క ములుగు జిల్లా ను అభివృద్ధి చేస్తుంటే జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారం చేస్తూ పూట గడుపుతున్న బడే నాగజ్యోతి నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి.రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం రేవంత్ రెడ్డి దేవాదుల ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.జూన్ 2లోపు భూసేకరణ పూర్తి చేసేందుకు 600 కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని ప్రకటించారు.రాష్ట్ర ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ వైపు ఉన్నారని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు నిద్ర పట్టడం లేక మతి భ్రమించి చిల్లర రాజకీయాలు చేస్తున్నారు.రామప్ప చెరువు నుంచి జంపన్నవాగుకు నీటిని అందిస్తామని సమ్మక్క బ్యారేజ్ ద్వారా పరిసర ప్రాంతాల ప్రజలకు రైతులకు మేలు జరుగుతుందని అన్నారు.ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలి అన్నారు.



## వైభవంగా అధ్యయనోత్సవం

గీసుగొండ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం బ్రహ్మోత్సవశోభను సంత రించుకుంది.వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అధ్యయనో త్సవం జరిగింది.శ్రీ స్వామివారి సన్నిధిలో ద్రవిడ ప్రబంధ పారాయణం, శ్రీ వైష్ణవ సాంప్రదాయంలో ఆల్వార్లచే రచింపబడిన నాలాయిర దివ్య ప్రబంధాన్ని అధ్యాపక స్వాములు పారాయణం చేశారని,భజనలు ,కీర్తనలతో వైభవంగా అధ్యయనోత్సవం జరిగినట్లు ఆలయ ధర్మకర్త శ్రీనివాసా చార్యులు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు ఫణీంద్ర,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు ఐదు రోజుల పాటు శిక్షణ తరగతులు



మహాదేవపూర్ ఫిబ్రవరి 23. మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలంలో ఇటీవల ఎన్నికైన వార్డు సభ్యులకు మహాదేవపూర్ మండల పరిషత్ కార్యాలయంలో 24 తేదీ మంగళవారం నుండి ఐదు రోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఏ.రవీంద్రనాథ్ తెలిపారు. మొదటి విడతగా అంబటిపల్లి, పెద్దంపేట, సూరారం, రాపల్లి కోట, ఎనకపల్లి, బెగులూరు, ఎలికేశ్వరం, బొమ్మపూర్, బ్రాహ్మణపల్లి ,గ్రామ పంచాయతీలకు చెందిన వార్డు సభ్యులకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో 24.నుండి 28. వరకు ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఐదు రోజుల శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఏ.రవీంద్రనాథ్ తెలిపారు.

### కమ్మెర మల్లన్న జాతర ఘటనపై యాదవ సంఘం ఆగ్రహం

### బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి యాదవ నాయకులు



భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య: నాగర్ కర్నూల్ మండలం కమ్మెర మల్లన్న జాతరలో బీసీ కులస్తులపై జరిగిన ఘటనను యాదవ సంఘం సోమవారం తీవ్రంగా ఖండించింది. పసిపాప ఉన్న విషయాన్ని పట్టించుకోకుండా అగ్రవర్ణ కుల అహంకారంతో జరిగిన ఈ దాడి దురదృష్టకరమని పేర్కొన్నారు.ఇలాంటి ఘటనలపై పార్టీలకు అతీతంగా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే బీసీ కులాలన్నీ ఐక్యంగా ఉద్యమాలు చేపడతాయని, అందులో యాదవుల పాత్ర ముందువరుసలో ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు పెంట సదానందం, పోలవేణి అశోక్ యాదవ్, నలినీటి సతీష్ యాదవ్, మెరుగుల మహేందర్ యాదవ్, గారవేన సమ్మయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి భౌతిక శాస్త్ర ప్రతిభ పరీక్ష నిర్వహణ




భూపాలపల్లి రూరల్ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య:జిల్లాస్థాయి భౌతిక శాస్త్ర ప్రతిభ పరీక్షను జిల్లా భౌతిక శాస్త్ర వేదిక ఆధ్వర్యంలో జెడ్పీహెచ్ఎస్ భూపాలపల్లి పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సెక్టోరియల్ అధికారులు విజయ్ పాల్ రెడ్డి, రమేష్, రాజగోపాల్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, జిల్లా భౌతిక శాస్త్ర వేదిక అధ్యక్షుడు బిల్ల రఘునాథ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గండు రాజబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.అతిథులు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర విజ్ఞానం అభివృద్ధి చెందుతోందని, విద్యార్థులు ప్రతి విషయాన్ని శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించి కొత్త ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఆన్లైన్ విధానంలో పరీక్ష నిర్వహించడం విద్యార్థులకు కొత్త అనుభవాన్ని కలిగించిందని తెలిపారు. జిల్లా స్థాయిలో విజేతలైన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో కూడా ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రావిటీ జూనియర్ కళాశాల డైరెక్టర్ మహేష్ బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు సుబాకర్ రెడ్డి, రజిత, కవిత, రంజాన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.విజేతలుమొదటి బహుమతి: ఎం.డి. సైలాని జెడ్పీహెచ్ఎస్ తాడిచెర్లరెండో బహుమతి: ఎస్. సందీప్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కాటారం (బాలురు) మూడో బహుమతి: బి. సిరిచందన జెడ్పీహెచ్ఎస్ తాడిచెర్లవిజేతలకు అధికారుల చేతుల మీదుగా మెమెంటోలు అందజేశారు.

## నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కృషి

### అప్పయ్యపల్లి సర్పంచ్ రమేష్



గణపురం రూరల్ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని అప్పయ్య పల్లి గ్రామం లో ముందస్తు ప్రణాళికతో వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు అప్పయ్యపల్లి సర్పంచ్ ఎలుక పెళ్లి రమేష్ తెలిపారు. సోమవారం గ్రామంలో మంచినీటి బోరు పనిచేయకపోవడంతో గ్రామ సర్పంచ్ 'ఎలుక పెళ్లి రమేష్'బోరు మోటర్ కు మరమ్మతులు పూర్తి చేయించారు గ్రామంలో వేసవిలో తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి శనిగరపు భద్రయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.

# పంకెన గ్రామంలో లోక్ అదాలత్ అవగాహన కార్యక్రమం



### లోక్ అదాలత్ ను వినియోగించుకోండి సమస్యలను పరిష్కరించుకోండి

### సత్వర న్యాయం కావాలంటే లోక్ అదాలత్ ఒకటే మార్గం -పి ఎల్ వి లక్ష్మీనారాయణ

పలిమెల ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం పంకెన గ్రామంలో పి ఎల్ వి కొక్కు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో లోక్ అదాలత్ పై గ్రామ ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. మండలంలోని పంకెన గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజల తో కలిసి లోక్ అదాలత్ పై గ్రామ ప్రజలు కు అవగాహన కార్యక్రమం నిర్వహించి అందులో భాగంగా పలిమెల పిఎల్వీ కొక్కు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ లోక్ అదాలత్ ను వినియో గించుకోండి సమస్యలను పరిష్కరించుకోవాలని, సత్వర న్యాయం కావాలంటే లోక్ అదాలత్ ఒక్కటే మార్గమని, చిరకాలంగా కోర్టు నందు పరిష్కారం కానీ నిలిచిపోయిన మీ కేసులను లోక్ అదాలత్ ద్వారా తక్కువ వ్యవధిలో ఖర్చు లేకుండా మీ కేసులను పరిష్కరించుకోవచ్చని మార్చి 28 రోజున జిల్లా కోర్టులో లోక్ అదాలత్ ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమం లో పలువురు నాయకులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎంజెపి పాఠశాలకు స్వచ్ఛ హరిత్ విద్యాలయ పురస్కారం




గణపురం రూరల్ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి ఎం జె పి బాలికల పాఠశాల కు స్వచ్ఛ ఈవమ్ హరిత విద్యాలయ రేటింగ్లో భాగంగా ప్రతిష్టాత్మకమైన స్వచ్ఛ హరిత్ విద్యాలయ పురస్కార్ లభించింది. ఈ పురస్కారాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ ఎ ,స్వప్న జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా స్వీకరించారు.పాఠశాలలో పరిశుభ్రత, హరిత వాతావరణం సృష్టించడం, పర్యావరణ పరిరక్షణలో విశేష కృషి చేయడం వంటి అంశాల ఆధారంగా ఈ గౌరవం దక్కింది. ఈ విజయానికి బీసీ వెల్ఫేర్ సెక్రటరీ సైదులు నిరంతర పర్యవేక్షణతో పాటు, వరంగల్ ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి రాజకుమార్ సమర్థమైన మార్గదర్శకత్వం, కృషి ముఖ్య కారణమని పాఠశాల వర్గాలు పేర్కొన్నారు. పాఠశాలకు ఈ పురస్కారం దక్కడం పట్ల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## కమ్మెర ఘటనపై ధర్మ సమాజ్ పార్టీ ఆగ్రహం

### బాధ్యులపై హత్య కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలికండే రవి



గణపురం రూరల్, ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య:కమ్మెర ఘటనపై ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు బాధ్యులపై హత్య కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండే రవి సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కండే రవి మాట్లాడుతూ నాగర్కర్నూలు జిల్లా కమ్మెర గ్రామంలో జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు. రజక (చాకలి) సమాజానికి చెందిన వ్యక్తులు దేవాలయంలోకి వెళ్లిన నేపథ్యంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన తుకారాం రెడ్డి అతని అనుచరులు దాడికి పాల్పడి ఇద్దరిని తీవ్రంగా గాయపరిచారని, రెండు నెలల శిశువును కాలితో తన్ని మరణానికి కారణమయ్యారనే ఆరోపణలను ప్రస్తావించారు. ఈ ఘటనపై వెంటనే హత్య కేసు నమోదు చేసి, సంబంధిత వ్యక్తులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, సర్పంచ్ పదవి నుండి తొలగించాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం పోలీస్ యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అణగారిన వర్గాలకు భారత రాజ్యాంగం కల్పించిన సమాన హక్కులు, రక్షణను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పిసిసి చీఫ్ ను కలిసిన జిల్లా అధ్యక్షుడు కరుణాకర్



భూపాలపల్లి టౌన్ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య: హైదరాబాదులో ఏఐసీసీ ఆదేశాలతో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర డిసిసిల శిక్షణ శిబిరం లో తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను శిక్షణ శిబిర సమావేశాల్లో సోమవారం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఫైట్‌ఫర్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో

- అధికారుల నిర్లక్ష్యం బచ్చన్నపేట ప్రజలకు శాపం
- బచ్చన్నపేటలో వెంటనే రహదారి వేయాలి
- మృత్యు గుంతల నుండి కాపాడండి అని మూడు గంటల పాటు భారీ ధర్నా నాలుగు కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు



బచ్చన్నపేట ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) : బచ్చన్నపేట లో రహదారి వెంటనే వేయాలని డిమాండ్ చేస్తూ ఫైట్ ఫర్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో సోమవారం భారీ రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫైట్ ఫర్ బచ్చన్నపేట సభ్యులు మాట్లాడుతూ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం మూలంగా ప్రతిరోజు ఎంతోమంది ఈ గుంతల్లో పడి గాయాల పాలవుతున్నారని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం బచ్చన్నపేట ప్రజలకు శాపంగా మారిందని వారు అన్నారు.రోడ్డుపై ఉన్న గుంతలు మృత్యు గుంతలుగా మారాయని బైకులపై వెళ్లిన పలువురు యువకులు మృతి చెందిన సంఘటనలు ఎన్నో జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నోసార్లు పత్రికల ద్వారా సమస్యను విన్నవించిన కూడా అధికార యంత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవ రిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామంలో వివిధ వ్యాపారాలు చేసుకుంటున్న వారి షాపుల్లోకి విపరీతంగా దుమ్ము వెళ్లడంతో వారు అనారోగ్యాల బారిన పడుతున్నారని అన్నారు. మాస్క్ పెట్టితేనే షాపు తెరవాలే తప్ప, వేరే మార్గం లేదన్నారు. కలెక్టర్ రావాలి. రోడ్డు నిర్మాణం పై హామీ ఇవ్వాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గత వారం ఇచ్చిన హామీ 15 రోజులలో రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పి 20 రోజులు గడిచిపోతున్న పనులు చేపట్టకపోవడంతో ఫైట్ ఫర్ బచ్చన్నపేట ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నాను విరమించాలని ఎస్ఐ హమీద్ కోరిన వారు వినలేదు. జిల్లా స్థాయి అధికారులు రావాలి, తమకు కచ్చితంగా హామీ ఇవ్వాలి అంటూ మొండికేశారు.విషయం తెలుసుకున్న ఏఈ స్వప్న, సీఐ అబ్బాయ రాస్తారోకో వద్దకు వచ్చి, రోడ్డు నిర్మాణంపై జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులతో మాట్లాడి, పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో ఫైట్‌ఫర్ బచ్చన్నపేట యూత్ సభ్యులు మాల్యాల అఖిల్ మాల,దండుగుల మురళి, యాకం రెడ్డి,అష్రఫ్ ,దేవరకొండ మహేష్, రాజేష్,శ్రీకాంత్ ,నర్సింగ సతీష్ సాయికుమార్ నాయకులు వెంకటరెడ్డి ,జిల్లా సందీప్, దొంతులచంద్రమౌళి బషీర్, అజయ్,ఆల్వాల రాజు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# నోరుకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన

కేసముద్రం,ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): బిజెపి,హిందూ సంఘాల నాయకులను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ స్థానిక బిజెపి నాయకులు నోరు కు నల్ల రిబ్బన్లు కట్టుకొని సోమవారం కేసముద్రం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడు తూ.. బాన్సువాడలో ఓ హిందూ మహిళపై, మతోన్మాదులు అత్యాచారయత్నానికి పాల్పడిన సంఘటనకు నిరసనగా బంద్ కు పిలుపునిచ్చిన బిజెపి, హిందూ సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దుశ్చర్య ను, సంతుష్టీకరణ రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేసి, అసలైన నేరస్థుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అధికార అహంకారానికి, ప్రభుత్వ బెదిరింపులకు భారతీయ జనతా పార్టీ భయపడే ప్రసక్తే లేదని,అక్రమ అరెస్టులు, పోలీసుల నిర్బంధాలు కాషాయ ప్రభంజనాన్ని ఆపలేవని,తెలంగాణ సమాజం కోసం, ప్రజల హక్కుల కోసం బిజెపి నాయకులు, కార్యకర్తలు చేస్తున్న అలుపెరగని పోరాటం ఇది అని,ధర్మం గెలిచే వరకు ఈ పోరు ఆగదని పార్టీ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహారెడ్డి ,కేసముద్రం మున్సిపాలిటీ కన్వీనర్ బోగోజు నాగేశ్వర చారి , సవిన్ , మధుకర్ , శ్రీనివాస్, అనిల్, లక్ష్మీ నారాయణ, సంపత్, చక్రధర్,రమేష్, వీరభద్ర చారి పాల్గొన్నారు.



# చిన్నారి మృతికి బాధ్యులపై మర్డర్ కేసులు నమోదు చేయాలి

- అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ బొల్లంపల్లి రాజు



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 23(మేజర్ న్యూస్ సూర్య): కుమ్మెర గట్టు మల్లన్న దర్శనానికి వెళ్లిన బీసీ కుటుంబంపై జరిగిన దాడిలో రెండు నెలల పసిపాప మృతి చెందడం దారుణమని అంబేద్కర్ సంఘం భీమదేవరపల్లి మండల కన్వీనర్ బొల్లంపల్లి రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు కారణమైన రెడ్డి కులస్తులపై హత్య కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ముల్కనూరులో ఆయన మాట్లాడుతూ, చిన్నారి మృతికి మొత్తం ఎనిమిది మంది బాధ్యులని పేర్కొన్నారు. అయితే ఇప్పటివరకు పోలీసులు నలుగురినే అదుపులోకి తీసుకోవడం ఆశ్చర్యకరమని అన్నారు. మిగిలిన వారిపైనా వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లౌకిక రాజ్యంలో ప్రతి భారతీయుడికి విద్య, వైద్యం, దైవ దర్శనం వంటి అంశాల్లో సమాన హక్కులు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. భారత రాజ్యాంగం అందరికీ సమానత్వాన్ని హామీ ఇస్తుందని, కులవివక్షకు ఎలాంటి స్థానం లేదని తెలిపారు. సామాజిక అసమానతలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టాలని, ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే స్పందించి కఠిన చర్యలు చేపట్టాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# జనగామలో ఘనంగా సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి క్యాలెండర్ ఆవిష్కరణ



లింగాలఘణపురం ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక జనగామ జిల్లా కేంద్రంలో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి ఉత్సవాల సన్నాహక కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవాలకు సంబంధించిన ప్రత్యేక క్యాలెండర్‌ను సామాజిక సమరసత వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పల ప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు.సమానత్వమే సంత్ రవిదాస్ మార్గం : ఈ సందర్భంగా అప్పల ప్రసాద్ మాట్లాడుతూ సంత్ రవిదాస్ మహారాజ్ కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమితమైన వారు కాదని, ఆయన సమస్త మానవాళికి మార్గదర్శి అని కొనియాడారు. కులమత భేదాలకు అతీతమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణమే ఆయన ఆశయమని పేర్కొన్నారు. నేటి సమాజానికి ఆయన బోధించిన మానవత్వం, సామాజిక న్యాయం మరియు సేవా భావం ఎంతో అవసరమని ఉద్ఘాటించారు.పాల్గొన్న ప్రతినిధులు ఈ కార్యక్రమంలో సమగ్ర మోచి కుల సంఘం ప్రతినిధులు మరియు సామాజిక వేత్తలు పాల్గొన్నారు. చంద్రగిరి శ్రీనివాస్ జనగామ టౌన్ వైస్ ప్రెసిడెంట్,ప్రభాకర్జ్ టౌన్ ప్రెసిడెంట్,సల్లా శివకుమార్ ట్రెజరర్,ఇతర సభ్యులు, జీవన్‌రెడ్డి, సాయిరాం, శోభ,అరుంధతి,చంద్రకళ పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ ఇంచార్జిగా దాసరి రవీష్ నియామకం



మహబూబాబాద్, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 26 నుంచి ప్రారంభం కానుంది. పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర పర్యవేక్షణ బాధ్యతలను బొంగునూరి మహేందర్ రెడ్డి, నేమూరి శంకర్ గౌడ్తో పాటు ఇతర సీనియర్ నాయకులకు అప్పగించారు. మహబూబాబాద్ జిల్లా ఇంచార్జిగా దాసరి రవీష్‌ను నియమించారు. గ్రామం నుంచి పట్టణం వరకు యువత, మహిళలు, సాధారణ ప్రజలను పెద్దఎత్తున సభ్యులుగా చేర్చేలా కార్యాచరణ చేపట్టాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చింది. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు.

# పేద ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత
- కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్షా 116రూపాయల ఆర్థిక సహాయం
- సంక్షేమ పథకాల కోసం ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వొద్దు
- అవినీతి, అక్రమాలు లేకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



లింగాలఘణపూర్ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) : నియోజకవర్గంలో ఎలాంటి అవినీతి, అక్రమాలు లేకుండా ప్రజలకు సూపరిపాలన అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. లింగాలఘణపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా లింగాలఘణపూర్ మండలానికి సంబందించిన 39మంది కల్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ లబ్ధిదారులకు 39లక్షల 04వేల 524రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం ప్రారంభం అయిన సందర్బంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ లు అవినీతి, అక్రమాలకు దూరంగా ఉంటూ గ్రామ అభివృద్ధి, గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి నా వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. మార్చి మొదటి వారంలో లింగాలఘణపూర్ మండల సర్పంచ్ లందరితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసుకుందామని ఆ సమావేశంలో మండలానికి సంబందించిన అన్ని అభివృద్ధి పనులపై వివరంగా చర్చించుకుందామని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి పథకం కొంత ఆర్థిక వెసులుబాటును కల్పిస్తున్నదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. ఇంట్లో ఆడపిల్ల పెళ్లి చేయాలి అంటే తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, కానీ ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఒక లక్ష 116 రూపాయలు ఎంతో భరోసా ఇస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఈ రెండు సంవత్సరాల కాలంలో రైతు సంక్షేమపైన, మహిళా సంక్షేమం పైన ప్రత్యేకించి పేద వర్గాల సంక్షేమం పైన దృష్టి పెట్టి కొత్తగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం ద్వారా ప్రతీ ఇంటికి 200యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ షాపుల ద్వారా పేద వర్గాలకు సన్నబియ్యాన్ని పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పైన అప్పుల భారం ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి గారు పేద వర్గాల సంక్షేమనికి, సంక్షేమ పథకాల అమలుకు పెద్ద పీట వేస్తున్నారని తెలిపారు. లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న నెల రోజులలో ప్రాసెస్ అయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో గాని, కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల విషయంలో గాని, సీఎంఆర్ఎఫ్ విషయంలో గానీ, ఇతర ప్రభుత్వ పథకాల విషయంలో గాని ఎవరు కూడా ఒక్క రూపాయి వేరే వారికి ఇవ్వవలసిన అవసరం లేదని సూచించారు. మీకు రావలసిన ప్రభుత్వ పథకాలు మీ ఇంటికే వస్తాయని తెలిపారు. అవినీతి అక్రమాలను తగ్గించి సుపరిపాలన అందిస్తూ ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో వేగంగా ముందుకు తీసుకుపోవాలనే ఆలోచనతోనే ముందుకు వెళ్తున్నామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో, సంక్షేమ పథకాల అమలులో మీ అందరి సహకారం కావాలని, మీ అందరి భాగస్వామ్యం కూడా కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపిడివో, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## వార్డు సభ్యులకు శిక్షణ



కేసముద్రం, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని వార్డు సభ్యులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం రెండవ విడత 15 గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీఓ హరీష్ మాట్లాడుతూ తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 నిబంధన ప్రకారం గ్రామ పంచాయతీ విధులు బాధ్యతలు, పారిశుద్ధ్యం,చెట్లను పెంచడం, వృక్ష సంపద, వీధి దీపాల పర్యవేక్షణ , మరుగు దొడ్ల నిర్మాణాలు చేపట్టే చర్యలు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల విధులు బాధ్యతలు అనే అంశాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ రాంమూర్తి, నాగార్జున, శ్రీను, రాజ్ కుమార్, శ్రీనివాస్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో రూ. 2.50 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- సర్పంచ్ నర్సింగ రామకృష్ణ







లింగాలఘణపూర్ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) : ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా చేపట్టిన 'అమ్మ ఆదర్శ పాఠశాల' కమిటీల ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జడ్.పి.హెచ్.ఎస్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సోమవారం నాడు పాఠశాల ఆవరణలో బాలుర మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 2,50,000 (రెండు లక్షల యాభై వేల రూపాయల) నిధులతో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్ మరియు సర్పంచ్ నర్సింగ రామకృష్ణ హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా నాణ్యమైన విద్యను అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తిని అశోక్ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్ దామర కావ్య ప్రభాకర్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ సెక్రెటరీ రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ గుర్రం బాలరాజు గౌడ్, జిల్ల సంయుక్త కార్యదర్శి దామెర నాగరాజ్, మాజీ సర్పంచ్ బోట్ల భాస్కర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ముసిగుంపల ఆంజనేయులు పాల్గొన్నారు. అలాగే వార్డ్ మెంబర్స్ వేల్పుల శోభారాణి, గొరిగే సందీప్, బొజ్జం సునీత ప్రభాకర్, నల్ల అజయ్, నల్ల విల్సన్, కొమ్మరాజుల రేణుక కొమురయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్, సమ్మక్క మేడం, నాయకులు కుర్రేముల రమేష్, కొత్తకొండ గోవర్ధన్, జెగ్గం ఆనంద్, అశోక్, చిట్ల తిరుమల రెడ్డి, కొమ్మరాజుల నరసింహం, దేవరాయి రాజు, క్రాంతి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్లను కలిసిన పాస్టర్స్ ఫెలోషిప్..



కేసముద్రం,ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): పాస్టర్స్ ఫెలోషిప్ (పరలోక ప్రార్థన సహవాసం) ఆధ్వర్యంలో సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్ పర్సన్ డాక్టర్ అల్లం రమ నాగేశ్వర్ రావు లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం,ల్ మున్సిపాలిటీ పాలకులు, ప్రజలు,అధికారుల క్షేమం కొరకు వారు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బనిశెట్టి వెంకటేష్, జాన్ మహబూబ్, జాన్ వెస్లీ, జోసెఫ్, పుల్లెంల శ్రీధర్, డేవిడ్,విజయ,దీవెన పాల్గొన్నారు,

# హైకోర్టు తీర్పు రాష్ట్ర మంత్రుల ప్రకటన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు మరియు ఉద్యమకారులకు తీపి కబురు



జనగామ టౌన్ సూర్య ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్: తెలంగాణ హైకోర్టు తీర్పు మరియు రాష్ట్ర మంత్రుల ప్రకటన తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు మరియు ఉద్యమకారులకు తీపి కబురు అని నేడు జిల్లా కేంద్రంలో పత్రికా విలేకరులతో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈగం శ్రీనివాస్ మాట్లాడుతూ. హైకోర్టులో ఉద్యమకారుల ఫోరం తరపున పిటిషన్లు వేయగా హైకోర్టు జడ్జి వారి న్యాయమైన కోరికలను వెంటనే అమలు పరచాలని ఫ్రీడమ్ ఫైటర్ శాఖకు ఆదేశాలు జారీ చేయడం హర్షనీయం అని అన్నారు లాయరు కరుణాకర్ రెడ్డి వాదించగా హైకోర్టు జడ్జి విజయసేన్ రెడ్డి స్పందించి ఉద్యమకారుల కుటుంబ బాధలను వారు పడే గోసలను ఆలోచించి ఆదేశాలు జారీ చేయడం జరిగింది అని అన్నారు. డాక్టర్ చీమ శ్రీనివాసరావు 8 సంవత్సరాల సుదీర్ఘ పోరాటానికి నేడు న్యాయం జరిగిందన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆనాడు పిసిసి ప్రెసిడెంట్ గా ఉన్న సమయంలో సీమ శ్రీనివాసరావు వారిని మర్యాదపూర్వకంగా కలసి. ఉద్యమకారుల గోసలను. బాధలను. వారికి వివరించి ఇందిరమ్మ 6 గ్యారంటీలలో ఒక భాగం ఏర్పాటు చేపించడం జరిగిందన్నారు నేడు రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మరియు పిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ నెల రోజులలో సబ్ కమిటీ ఏర్పాటు చేసి అమరవీరుల కుటుంబాలను మరియు ఉద్యమకారులను. గుర్తించి వారికి 250 గజాల స్థలం మరియు 25 వేల పెన్షన్, గుర్తింపు కార్డులు మంజూరు చేయడం జరుగుతుందని మాట్లాడడం జరిగిందన్నారు. ఈనాడు కొంతమంది పని కట్టుకొని చీమా శ్రీనివాసరావుకి ఎక్కడ క్రెడిట్ దక్కుతుందో అని లోలోపల బాధపడుతూ ఎన్నో కుట్రలు చేస్తూ పెయిడ్ వర్కర్లను సృష్టించుకుని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులను బదనాం చేసే విధంగా వారి మనసును గాయపరుస్తున్నారు 14 సంవత్సరాలు వాడుకొని పది సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా ఏనాడు అమరవీరుల కుటుంబాలను కానీ ఉద్యమకారులను కానీ పట్టించుకున్న పాపాన పోలేదు నేడు మేము అది చేసినం ఇది చేసినము అనుడు ఎంతవరకు నిజం. యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి మొత్తం తెలుసన్నారు. మీరు ఎన్ని వేషాలు వేసినా ప్రజలు మిమ్మల్ని నమ్మే రోజులు పోయాయి.ఏది ఏమైనా న్యాయం ఏదో ఒక రోజు తప్పకుండా గెలుస్తుందని హైకోర్టు ఈ తీర్పు ద్వారా ప్రజానీకానికి తెలపడం జరిగిందన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ప్రతి ఉద్యమకారుడు మహిళా ఉద్యమకారులు చీమ శ్రీనన్న వెంటే ఉంటారన్నారు

# గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్‌లో భోజనంపై విద్యార్థినుల ఆందోళన

## - ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆకస్మిక తనిఖీ, అధికారులకు కఠిన ఆదేశాలు
## - ఎమ్మెల్యే సందర్శనతో ఆందోళన విరమించిన విద్యార్థినిలు



పాలకుర్తి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని గూడూరు ట్రైబల్ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌లో సరైన భోజనం అందించడం లేదని ఆరోపిస్తూ విద్యార్థినులు సోమవారం హాస్టల్ ప్రాంగణంలో ఆందోళన చేపట్టారు. మెనూ ప్రకారం ఆహారం ఇవ్వడం లేదని, నాణ్యత లేని భోజనం అందిస్తున్నారని, గత కొన్ని రోజులుగా సమస్యను తెలియజేసినా పరిష్కారం కాలేదని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆరోగ్యం దెబ్బతింటోందని, చదువుపై కూడా ప్రభావం పడుతోందని వారు పేర్కొన్నారు.విషయం స్థానిక శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి దృష్టికి వెళ్లగా వెంటనే స్పందించారు. ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా హాస్టల్‌ను ఆకస్మికంగా సందర్శించి నేరుగా విద్యార్థినులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఒక్కో విద్యార్థినితో మాట్లాడి భోజన నాణ్యత, మెనూ అమలు, వసతి సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం హాస్టల్ వంటశాలను పరిశీలించి, ఈ రోజు సిద్ధం చేసిన భోజనాన్ని తనిఖీ చేశారు. బియ్యం, కూరగాయలు, ఇతర సరుకుల నాణ్యతను పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్లు, సరఫరా రికార్డులు, హాజరు పట్టికలు తదితర పత్రాలను కూడా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ఆహారం అందించడంలో లోపాలు ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే గూడూరు హాస్టల్ పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియజేశారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోషకాహారం అందించడం ప్రభుత్వం బాధ్యత అని స్పష్టం చేశారు. తక్షణమే విచారణ జరిపి, అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.విద్యార్థుల ఆరోగ్యం, చదువు విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ప్రభుత్వ పథకాల అసలు ఉద్దేశ్యం విద్యార్థుల సంక్షేమం. అందుకు అనుగుణంగా హాస్టళ్లలో ఆహారం, వసతి, పరిశుభ్రత విషయంలో ప్రమాణాలు తప్పక పాటించాలి అని పేర్కొన్నారు. ఇకపై హాస్టల్ నిర్వహణపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే తక్షణ స్పందనతో విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను ప్రత్యక్షంగా విని, వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్య త్వరితగతిన పరిష్కారమవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.



# మృతుని కుటుంబానికి సర్పంచ్ పరామర్శ



లింగాలఘణపూర్ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) : నెల్లుట్ల గ్రామానికి చెందిన పెరుమెల్లి ఎల్లయ్య మరణించడం పట్ల గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న వెంటనే సర్పంచ్ మృతుని నివాసానికి చేరుకొని, ఎల్లయ్య పార్థివ దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎల్లయ్య గారి మరణం వారి కుటుంబానికి తీరని లోటని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం శోకసప్తప్త కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.ఈ నివాళులర్పించిన వారిలో ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బత్తిని అశోక్ గౌడ్, వార్డ్ సభ్యులు వంగ సతీష్, బొజ్జం సునీత ప్రభాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సింగ రమేష్ పాల్గొన్నారు. అలాగే నాయకులు కుర్రేముల రమేష్, జెగ్గం ఆనంద్, అశోక్, నల్ల మైసయ్య, కొంద్ర యోనా, ఎస్తపురం కిష్టయ్య, బొజ్జం లక్ష్మణ్, నర్సింగ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు1996లోనే నాంది వేసిన మహనీయులు క్రీశే;గుగులోతు బొజ్యఖీరి

## - మండలవిద్యాశాఖఅధికారి రాందాస్
## - పాఠశాల ఆవరణంలో నూతన శిలాఫలకాన్ని ఆవిష్కరించినబొజ్య వారసులు





నెల్లికుదురు ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్(సూర్య) నాగరికతపెరుగుతున్న నేపథ్యంలోఅప్పట్లోనే గిరిజనులైన కీ;శే;గుగులోతు బొజ్యఖీరిదంపతులు విద్యార్థుల భవిష్యత్తుకుపునాదిలాగా ఉండే పాఠశాల కోసం10 గుంటలభూమిని దానం చేయడం ఎంతో గొప్ప విషయమని మండల విద్యాశాఖఅధికారి రాందాస్ అన్నారు.సోమవారం మండలంలోని దుర్గభవాని తండాలోపాఠశాలఆవరణంలో గూగులోతు కిష్టు, భీమ్లా, రాందాన్ లజ్ఞాపకార్థంగా నూతన శిలాఫలకాన్ని గూగులోతు బొజ్యవారసుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి రాందాస్ హాజరై ఆవిష్కరించారు. అనంతరం వచ్చిన అతిథులందరికీ భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.పాఠశాల హెచ్‌ఎం శ్రీదేవితో కలిసి అంగన్వాడిసెంటర్ కు నవీన్ ప్రెజర్ కుక్కర్‌ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూగిరిజనులు ఎందులో వెనుకడుగు వేయకూడదు అని,అన్ని రంగాలలో ముందుకు సాగడానికివిద్యా చాలా ముఖ్యమని చిన్నతనం నుండే విద్యను అభ్యసించడానికి పాఠశాల స్థాయి ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలోడిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,పరిపాటి వెంకటరెడ్డి,నిర్వాహకులు గూగులోతునవీన్, గూగులోతు రాము,గూగులోతు శంకర్,భూక్యవీరన్న, స్థానిక సర్పంచ్ వీరన్న, ఎంపీటీసీ హనుమంతు, మాజీసర్పంచ్అనిల్, వడ్లకొండ యాకయ్య, వారసులు కిమ్లా, శ్రీను, రామచందర్, జగన్, సుమన్ పాల్గొన్నారు.

# నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కృషి

**- అప్పయ్యపల్లి సర్పంచ్ రమేష్**

గణపురం రూరల్ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని అప్పయ్య పల్లి గ్రామం లో ముందస్తు ప్రణాళికతో వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు అప్పయ్యపల్లి సర్పంచ్ ఎలుక పెల్లి రమేష్ తెలిపారు. సోమవారం గ్రామంలో మంచినీటి బోరు పనిచేయకపోవడంతో గ్రామ సర్పంచ్ "ఎలుక పెల్లి రమేష్"బోరు మోటర్ కు మరమ్మతులు పూర్తి చేయించారు గ్రామంలో వేసవిలో తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్ రెడ్డి శనిగరపు భద్రయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.



## అక్కంపేటలో 10 లీటర్ల నిషేధిత నాటు సారా పట్టివేత

**- ఆత్మకూరు ఎస్ ఐ పి. తిరుపతి**



ఆత్మకూరు ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): సోమవారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అక్కంపేట గ్రామంలో విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ ఐ పి. తిరుపతి పోలీస్ సిబ్బందితో అక్కంపేట గ్రామంలో దాడి నిర్వహించామన్నారు. అక్కంపేటలో ప్రస్తుతం నివసిస్తున్న నందిగామకు చెందిన పోరిక మురళి ఇంటిపై దాడి చేపట్టగా, దాడి సమయంలో నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా, తెలంగాణ ప్రభుత్వం నిషేధించిన గుడుంబాను అక్రమంగా తయారు చేసి విక్రయిస్తున్నట్లు అంగీకరించా డన్నారు.నిందితుడి వద్ద పోలీసు అధికారులు ఒక గన్నీ సంచి 10 లీటర్ల గుడుంబా ఉన్న ఒక ప్లాస్టిక్ క్యాను లను గుర్తించినట్లు , గుర్తించిన వస్తువులను మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నామన్నా రు.ఈ మేరకు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశా మన్నారు. నిందితుడిని న్యాయస్థానం ఎదుట హాజరు పరచగా, చట్ట పరమైన రిమాండ్‌కు తరలించామన్నారు.నిందితుడు పోరిక మురళి పూర్వంలో కూడా గుడుంబా కేసుల్లో ఉన్నట్లు తెలిపారు.అక్రమంగా గుడుంబా తయారీ మరియు విక్రయం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్సన్నట్లు వారు అన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో అందించే ఆహారం అత్యంత నాణ్యంగా ఉండాలి

**- సూపర్వైజర్ సరిత**

**- అంగన్వాడి సెంటర్లో ఆరోగ్యలక్ష్మీకమిటీ ఎన్నిక**



నెల్లికుదురు ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్(సూర్య) అంగన్వాడి సెంటర్లో అందించే ఆహారం అత్యంత నాణ్యంగా పౌష్టికరంగా ఉండాలని సూపర్వైజర్ సరిత అన్నారు. సోమవారం మండలంలోని మధనతుర్తి గ్రామ అంగన్వాడ సెంటర్లోబి1లో సూపర్వైజర్ సరిత ఆధ్వర్యంలో ఆరోగ్య లక్ష్మీ కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ రాధ హాజరై మాట్లాడుతూ కమిటీలో 11 మంది సభ్యులు ఉంటారని, చైర్మన్ గా సర్పంచ్ వడ్లకొండ రాధ యాకయ్యని, కన్వీనర్ గా అంగన్వాడి టీచర్ పుష్పలత, సభ్యులుగావీఓ ప్రతినిధులు ఇద్దరు, ఒక గర్భిణి, ఒక బాలింత, పిల్లల తల్లులు ఇద్దరు, కిషోర్ బాలిక సభ్యులుగా ఉంటారని పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడి సెంటర్‌లో అందించే ఆహారం పౌష్టికంగా ఉండాలని,ప్రీస్కూల్ కార్యక్రమాన్ని సరిగ్గాచేపట్టాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలు,చిన్నారులు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో అంగన్వాడి టీచర్, అంగన్వాడి హెల్పర్ శ్రీ దేవి, బాలింతలు, గర్భిణీలు పాల్గొన్నారు.

## నేటి నుంచి వార్డు సభ్యులకు శిక్షణ




భీమదేవరపల్లి, ఫిబ్రవరి 23 (మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని 25 గ్రామపంచాయతీల్లోని 232 వార్డు సభ్యులకు పరిపాలన, చట్టాలపై అవగాహన కల్పించే శిక్షణ కార్యక్రమం మంగళవారం నుంచి ప్రారంభం కానున్నట్లు ఎంపీఓ నాగరాజు సోమవారం వెల్లడించారు. గట్ల నర్సింగాపూర్, సాయినగర్ రైతు వేదికల్లో ఈ నెల 24 నుంచి 28వ తేదీ వరకు విడతలవారీగా శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ చట్టాలు, గ్రామపంచాయతీ నిర్వహణ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ఆర్థిక వ్యవహారాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని 25 మంది ఉపసర్పంచులు, 207 మంది వార్డు సభ్యులు ఈ శిక్షణలో పాల్గొంటారని ఎంపీఓ తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధులు సమర్థవంతంగా పనిచేయడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని ఎంపీఓ అన్నారు.

## పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**- స్ట్రామ్ డ్రైయినేజీ నిర్మాణంతో పట్టణ ప్రజలకు మేలు**

**- రూ.4కోట్లతో రోడ్డు విస్తరణ,డ్రైనేజీ నిర్మాణం**

**- మరిపెడ మున్సిపాలిటీ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి**





మరిపెడ,ఫిబ్రవరి 23,మేజర్ న్యూస్(సూర్య):స్ట్రోం డ్రైనేజీతో పారిశుధ్య కష్టాలు తీరనున్నాయని,కాంట్రాక్టర్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని మరిపెడ మునిసిపాలిటీ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు.మరిపెడ మున్సిపాలిటీలోని మున్సిపల్ పార్క్ రోడ్ నుంచి కార్గిల్ సెంటర్ వరకు సుమారు రూ.2కోట్లతో మంజూరైన స్ట్రోం డ్రైనేజీ నిర్మాణ పనులను 14 వార్డు కౌన్సిలర్ జాటోతు సురేష్ నాయక్ తో కలిసి ప్రారంభించారు.పట్టణ అభివృద్ది కోసం ఎప్పటికప్పుడు అహర్నిషలు కృషి చేస్తూ,ఫైనాన్స్ క్లీయరెన్స్ చేయిస్తున్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోడ రవి, గంధసిరి భిక్షపతి,అలువాల ఉపేందర్,యువ నాయకులు యాకన్న, సాయి,మున్సిపాలిటీ వర్క్ ఇన్ స్పెక్టర్ వెంకట్ లాల్ తదితరులున్నారు

## డిఏ ఏరియర్స్‌ను దశలవారీగా కాకుండా ఒక్కసారే చెల్లించాలి..

**- సీపీఎస్ ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని**

**సీపీఎస్ ఈయు ఆధ్వర్యంలో నిరసన..**



కేసముద్రం,ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ లో సోమవారం భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నం భాస్కర్ ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నం భాస్కర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగులకు ఇచ్చేటు వంటి డిఏ ఏరియర్స్ ను దశలవారీగా కాకుండా ఏక మొత్తంలో చెల్లించాలని, అలాగే కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్వల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్ళం వీరారెడ్డి,ఇనుగుర్తి మండల అధ్యక్షులు బొరిగే రాములు,మండల బాధ్యులు మోహనకృష్ణ, రఫీ పాషా,రామారావు, రణదీప్ ,వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు .

## మహబూబాబాద్ లో ఘనంగా కొత్త మున్సిపాలిటీ

# పాలకమండలి పదవి స్వీకారోత్సవం




మహబూబాబాద్, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మున్సిపల్ కౌన్సిల్ కొత్తగా ఎన్నికైన చైర్ పర్సన్ జ్యోతి గుగులోత్ మరియు వైస్ చైర్‌పర్సన్ సోమయ్య సూర్నపుల పదవి స్వీకారోత్సవం పిఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మురళి నాయక్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్‌తో పాటు 36 వార్డు కౌన్సిలర్లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలో ఎన్నికైన ప్రతీ సభ్యుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రతి వార్డు ప్రజల నమ్మకంతో గెలిపించారని గుర్తుచేశారు. వార్డుల్లోని సమస్యలను తక్షణమే పరిష్కరించాలనీ, ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ "వచ్చే రెండున్నర ఏండ్లలో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగనున్నాయిని ప్రతి ఒక్క వార్డు కౌన్సిలర్ దానికి సహకరించాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులను సమకూర్చారని ఇంకా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించేందుకు మార్చ్ చివరి వారంలో జిల్లాకు విచ్చేస్తున్నారని అన్నారు. ఈ పదవి స్వీకారోత్సవంలో మున్సిపాలిటీ కమిషనర్ రాజేశ్వరరావు, ఏఈ, డిఇ లు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అగ్ర వర్ణ పెత్తందారుల దాష్టికానికి పసిపాప బలి

- పసిపాపను హత్య చేసిన అగ్రకులాల పెత్తందారులను కఠినంగా శిక్షించాలి
- టిఆర్‌విఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏదునూరి మదార్
- కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల శేఖర్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్: జనగామ జిల్లా అంబేద్కర్ సెంటర్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అగ్రవర్ణాల దిష్టిబొమ్మ దహనం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజకులపై దాడి చేసి, పసిపాపను హత్య చేసిన అగ్రకుల పెత్తందారుల దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు తుటి దేవ దానం అధ్యక్షత వహించగా రజక వృత్తిదారుల రాష్ట్ర అధ్యక్షులు ఏదునూరి మదార్ మరియు కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొట్ల శేఖర్ మాట్లాడుతూ, నాగర్ కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో గత బుధవారం రోజున మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా రజక దంపతులు స్వామివారి దర్శనం కోసం గుడిలోకి ప్రవేశించగా రజక కులస్తులు టికెట్టు లేకుండా గుడిలోపలికి రావద్దు అని రజకులపై దాడి చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. కుటుంబ సభ్యులు మాపై దాడి జరపొద్దని, బాధితులు పెత్తందారుల కాళ్లపై పడి దండం పెట్టారు. కీర్తి తన రెండు నెలల బిడ్డను పెత్తందారు శ్రీనివాసరెడ్డి కాళ్లపై వేసి కొట్టొద్దని ప్రాధేయపడ్డ కనికరించకుండా ఆవేశంతో ఊగిపోయిన పెత్తందారులు, బిడ్డను కాళ్లతో తన్ని విసిరేశారు. దీనితో ఆ బిడ్డ కొన ఊపిరితో అపస్మారస్థితిలోకి వెళ్లిపోవడం జరిగింది. ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆ పసిపాప మృత్యువుతో పోరాడి శనివారం రోజు మరణించిందని ఆయన అన్నారు. ఇంత జరుగుతున్న పోలీసు యంత్రాంగం బాధితుల పక్షాన కేసు నమోదు చేయకుండా బాధితులపైనే తిరిగి కేసు నమోదు చేశారని అగ్రకులాల పెత్తందారులకు పోలీసులు వత్తాసు పలకడం సరైనది కాదని ఆయన అన్నారు. దోషులను కఠినంగా శిక్షించకుండా పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం సరైనది కాదని, పసిపాప హత్యకు కారణమైన దోషులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించే వరకు మా పోరాటం కొనసాగుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు జిల్లా గౌరవ అధ్యక్షులు కొలిపాక నరసింహులు, జనగామ మున్సిపల్ కౌన్సిలర్ మామిడాల రజిత రాజు, ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఎం డి. హజార్, మిమలాపురం ఎల్లయ్య, చల్లగురుగుల పరుశు రాములు, ఉల్లెంగుల కృష్ణ, ఏదునూరి సారయ్య, చంద్రశేఖర్, రాదు, సాత పెల్లి కరుణాకర్, ఎల్లయ్య, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం యాదగిరి, సహాయ కార్యదర్శి మబ్బు ఉప్పలయ్య, పట్టణ కార్యదర్శి శ్రావణ్ కుమార్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీకాంత్, మంజుల, చంద్రకల, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు




# పేదలకు అండగా కల్యాణలక్ష్మి పథకం

- జీడికల్ సర్పంచ్ కొండబోయిన మమత సంపత్ యాదవ్



లింగాలఘణపూర్ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) : ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి పథకం పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు కొండంత అండగా నిలుస్తోందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. సోమవారం లింగాలఘనపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిడికల్ సర్పంచ్ కొండబోయిన మమత సంపత్ యాదవ్ అధ్వర్యంలో జీడికల్ గ్రామానికి చెందిన మద్దెబోయిన అనిత మరియు తుటి పద్మ అనే లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. గ్రామ అభివృద్ధిపై సర్పంచ్ వ్యాఖ్యలు : జీడికల్ సర్పంచ్ కొండబోయిన మమత సంపత్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీడికల్ ఉప సర్పంచ్ గండబోయిన నరేష్, వార్డ్ సభ్యులు మూల వెంకట్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో బిజెపి ఎమ్మెల్యేలపై దాడులను ఖండిస్తున్నాం

- బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేశ్



బచ్చన్నపేట ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుని,బిజెపి ఎమ్మెల్యేలను,ఎంపీలను, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనం గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో కాంగ్రెస్, ఎంఐఎం నాయకులు చేస్తున్న అరాచకాలను ఖండిస్తూ,నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ, బచ్చన్నపేట బిజెపి అధ్యక్షుడు బంగారు మహేశ్ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కామారెడ్డి లో స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేశారని,బాన్సువాడ లో ఓ హిందూ మహిళపై,మతోన్మాదులు అత్యాచారయత్నానికి పాల్పడిన సంఘటనకు నిరసనగా బంద్ కి పిలుపునిచ్చిన బిజెపి హిందూ సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని,వారిని వెంటనే విడుదల చేసి,అసలైన నేరస్థుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ,బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావుని బిజెపి ఎమ్మెల్యేలు,ఎంపీలు,ఎమ్మెల్సీ లను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని బిజెపి,హిందూ సమాజం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధికార ప్రతినిధి సద్దిసోమిరెడ్డి, యువమోర్చా మండల ఉపాధ్యక్షుడు కక్కేర్ల గణేష్, మండల సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# కుందారం అభివృద్ధికి కడియం భరోసా

- 3 నెలల్లో ప్రధాన సమస్యల పరిష్కారం
- కుందారం చెరువులో 365 రోజులు నీరు ఉండే విధంగా కాలువకు తూము ఏర్పాటు చేస్తా
- రెండు పంటలకు సాగు నీరు అందిస్తా
- వారం రోజుల్లో 40 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తా
- స్మశాన వాటికకు రోడ్డు, విద్యుత్ లైన్, వీధి దీపాలు ఏర్పాటు చేయిస్తా
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి





లింగాలఘణపురం ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య) : కుందారం గ్రామస్తులతో ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి కుందారం గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని అందుకు గ్రామ ప్రజలందరూ సహకరించాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.లింగాలఘణపూర్ మండలం కుందారం గ్రామస్తులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. గ్రామంలోని సమస్యలపై గ్రామస్తులతో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, స్థానిక నాయకులు పలు గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందులో ప్రధానంగా స్మశాన వాటిక రోడ్డు, డ్రైనేజి, సిసి రోడ్లు, ఇందిరమ్మ ఇండ్లు, కమ్యూనిటీ హాల్లు, విద్యుత్ దీపాలు వంటి సమస్యలను ఎమ్మెల్యే కి వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ కుందారం గ్రామంలో మూడు ప్రధాన సమస్యలను మూడు నెలలో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. అందులో మెదటిది కుందారం గ్రామ చెరువులో 365రోజులు నీరు ఉండి రెండు పంటలకు సాగు నీరు అందే విధంగా కాలువకు తూము, చెరువుకు షేటర్ ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. రెండొవది స్మశాన వాటికకు రోడ్డు ఏర్పాటు తో పాటు విద్యుత్ లైన్, వీధి దీపాలు ఏర్పాటు చేస్తానని అన్నారు. అలాగే మూడోది వారం రోజులలో 40ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని ఈ మూడు పనులను 3నెలల్లో పూర్తి చేస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. వీటితో పాటు అంగన్వాడీ భవనానికి స్థలం అందుబాటులో ఉంటే వెంటనే మంజూరు చేస్తానని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాళ్లకు 5లక్షల చొప్పున 2 కమ్యూనిటీ హాళ్లకు 20లక్షలు మంజూరు చేస్తానని అన్నారు. అలాగే మరో రెండునెలల్లో కొత్త కమ్యూనిటీ హాల్లతో పాటు మరో 60 ఇందిరమ్మ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇవన్ని జరగాలి అంటే గ్రామస్తులు సహకారం ఉండాలని, కుందారం గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు.అనంతరం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. లబ్ధిదారుని కుటుంబ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. ఇంటి నిర్మాణాన్ని పరిశీలించి నిర్మాణానికి అయిన వ్యాయాన్ని అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసుకున్న లబ్ధిదారునికి, వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వాత కుందారం గ్రామంలో నూతనంగా నిర్మించిన బీరప్ప ఆలయంలో నిర్వహించిన బీరప్ప కామరతి కల్యాణ మహోత్సవానికి హాజరయ్యారు. ఆలయ పూజారులు, కురుమ కులస్తులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు.ఆలయంలో స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా కుందారం గ్రామ ప్రజలపై బీరప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ప్రజలందరూ సుఖ శాంతులతో,ఆయురారోగ్యాలతో ఉండే విధంగా దీవించాలని ప్రార్థించారు. భవిష్యత్ లో ఆలయ అభివృద్ధికి నా వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూకట్ల రాజు, మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి, జిల్లా బిసి సేల్ అధ్యక్షుడు ప్రవీణ్, మండల పార్టీ అధ్యక్షుడు శివ కుమార్, ఇతర ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామపాలనలో వార్డు మెంబర్ల పాత్ర కీలకమైనది

- తహసిల్దార్ చందా నరేష్
- ఓరియంటేషన్ పైవార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమ నిర్వహణ





నెల్లికుదురు ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్(సూర్య) గ్రామంఅభివృద్ధి చెందాలన్న గ్రామ పాలనలోవార్డు మెంబర్ల పాత్ర కీలకమైనదనితహసిల్దార్ చందా నరేష్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలోతహసిల్దార్ చందా నరేష్ ఆధ్వర్యంలో మొదటి విడత శిక్షణలో భాగంగామండలంలోని 15 గ్రామపంచాయతీలలోని136మందివార్డుసభ్యులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీ ఓ పద్మ, ఎస్సై రమేష్ బాబు,సర్పంచ్ పులి వెంకన్న పాల్గొని మాట్లాడుతూగ్రామపాలననువిజయవంతంగా నిర్వర్తించడానికి, గ్రామ అభివృద్ధిని పెంపొందించడానికి అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు

## బేబీ మౌనికకు ఘన నివాళ్ళు



నర్సంపేట ఫిబ్రవరి 23, సూర్య మేజర్ న్యూస్ : నర్సంపేట జోనల్ ఇన్చార్జ్ వైనాల కార్తీక్ సూచన మేరకు జిల్లా అధ్యక్షులు బస్కే నాగరాజు ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గంలో బేబీ మౌనిక ఘన నివాళ్ళు అర్పించిన నియోజకవర్గ కమిటీ నర్సంపేట పట్టణ కేంద్రంలో అమరవీరుల స్థూపం వద్ద నాగర్ కర్నూల్ జిల్లా కమ్మేరీ గ్రామశీలో జరిగిన గొడవలో తుకారాం శ్రీకాంత్ రెడ్డి అనే వ్యక్తితో పాటు మరికొంత మంది గుండాలు కులపేరుతో దర్శించుకుంటూ రజక కుటుంబానికి బేబీ మౌనిక 2 నెలలు వయసుగల పాపని కాలుతో తన్ని కొట్టడం వలన పసికందు మృతి చెందటం జరిగింది తక్షణమే ఈ రెడ్డి గుండాలను కేసు నమోదు చేసి రిమాండ్ పంపాలని అదేవిధంగా నిరుపేద రజక కుటుంబానికి ప్రభుత్వం తరుపున ఇఫ్రేక్షియ 50 లక్షలు రూపాయలు ప్రకటించాలని బహుజన్ సమాజ్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు వడ్లూరి రామకృష్ణ చారి డిమాండ్ చెయ్యటం జరిగింది.ఈ కార్యక్రమంలో కన్వీనర్ జన్ను అజయ్, నర్సంపేట నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు కార్తీక్ అరవింద్ విఘ్నేష్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో రజకులు ఉన్నట్టా ? లేనట్టా ?

- మన ఇంటి వరకు వస్తేనే స్పందిస్తారా ?
- రెడ్డి కులస్తుల పై ప్రెస్ మీట్ పెట్టడానికి జంకుతున్నారా ?
- ఎదురించేవాడు లేకపోతే బెదిరించేవాడిదే రాజ్యం అవుతుందని మరిచారా ?
- చాకలి ఐలమ్మ జయంతి,వర్ధంతి చేసుడు ఎరికే కానీ ఆమె లెక్క పోరాటం చేయడం తెలీదా?



కమలాపూర్ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య : సామాజిక స్పృహ కోల్పోయి కొద్దిమంది మృగాలు పైశాచిక ఆనందం పొందుతూ కాలం వెళ్లదీస్తున్నారు. కులం పేరుతో దూషించడం కానీ వివక్ష చూపడం కానీ ఇంకా సమాజంలో కొనసాగుతూనే ఉంది. పెరియార్,పూలే, అంబేద్కర్ వంటి ఎంతో మంది మహానుభావులు కులం పేరుతో జరుగుతున్న దాడులు,వివక్షతను ఎండగట్టినప్పటికీ ఆది ఇంకా పూర్తిగా మనిషి నుండి పోలేదు అనడానికి నాగర్ కర్నూల్ జిల్లా లో చోటు చేసుకున్న దాడే సజీవ సాక్ష్యం. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొంతమంది రజక కులస్తుల పై చేసిన దాడిలో 2 నెలల పసికందు మృతి చెందింది. మహిళలు అని చూడకుండా వారి పట్ల విచక్షణ రహితంగా దాడులు చేశారు. ఆ దాడిలో 2 నెలల పసికందు మృతి చెందడం ఆ కుటుంబానికి తీరని లోటుగా కనిపిస్తుంది.18 వ తేదీన జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో విశారదన్ మహరాజ్,తీన్మార్ మల్లన్న వంటివారు నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ కి వెళ్లి పసికందును చంపిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బైరి నరేష్, రాజ్యాంగ పరిరక్షణ దళం అధ్యక్షుడు రేంజర్ల రాజేష్ వంటి వారు సామాజిక మాధ్యమాల్లో ఆ సంఘటన ను ఖండిస్తూ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఎక్కడో ఎవరి మీదనో జరిగిన దాడికి ఖండిస్తున్న వారికి అసలు ఎలాంటి సంబంధం లేదు. అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో, ఆయన ఇచ్చిన హక్కులతో,ఆయన ఆశయాలను కొనసాగించడం కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ,ఉన్నత వర్గాల పేద ప్రజల పైన కూడా ఎలాంటి సంఘటన చోటుచేసుకున్న గొంతెత్తి నిలదీస్తారు అవసరమైతే న్యాయం జరిగేంత వరకు పోరాడుతుంటారు. అలాంటిది ఒక రజక కుటుంబం పై దాడి జరిగితే రెండు నెలల పసికందు మృతిచెందితే కూడా కనీసం రజక సంఘం నాయకులు ఎవరు కూడా నోరేత్తడం లేదు. చాకలి ఐలమ్మ వారసత్వం ఎక్కడ పోయింది ? జయంతులు, వర్ధంతులు జరపడం వరకేనా ఈ రజక సంఘాలు పని చేసేవి. ఎక్కడో జరిగిన దానికి మాకెందుకులే మా ఇంటి వరకు వచ్చేసరికి చూద్దాం లే అనుకుంటున్నారా ? చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఎక్కడ పోయింది. మండలంలో అసలు రజకులు ఉన్నారా అనే అనుమానాలు తలెత్తున్నాయి. దాడి చేసిన రెడ్డి లను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తే మా దగ్గర ఉన్న రెడ్లు మమ్మల్ని ఏం చేస్తారో అని భయపడుతున్నారా ? ఎదురించేవాడు లేకపోతే బెదిరించేవాడిదే రాజ్యం అవుతుందని కనీస అవగాహన లేకుండా ఉన్నారా. రెడ్లలో ఉన్న మంచివారు కూడా ఈ ఘటన ను ఖండిస్తున్నారు కదా. ఇప్పటికైన రజక సంఘాల నాయకులు బయటకు వచ్చి దాడి చేసిన వారికి శిక్ష పడేంత వరకు పోరాటం చేయండి లేదంటే రజకుల మనుగడ మసకబారిపోతుందని గ్రహించాలి. లే రజక నిన్ను నువ్వు రక్షించుకోకపోతే నిన్నెవ్వడు రక్షించడు.




# పీహెచ్సీలో ఉచిత హ్యాండ్ హెల్డ్ ఎక్స్ రే శిబిరం ఏర్పాటు

కమలాపూర్ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఉచిత హ్యాండ్ హెల్డ్ ఎక్స్ రే శిబిరం ను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ ప్రారంభించారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. 72 మంది కి ఊపిరితిత్తుల పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజ్ మాట్లాడుతూ రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఎక్స్ రే యంత్రం ద్వారా పరీక్షలు నిర్వహించి నిమిషాల్లోనే రిపోర్టు ఇవ్వడం జరుగుతుందన్నారు. కృత్రిమ మేధ సాంకేతికతతో టిబి వ్యాధిని త్వరగా గుర్తించడం సాధ్యమవుతుందన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా మందులు అందజేస్తుందన్నారు. ఈ నెల 24,26,27 తేదీల వరకు ఈ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రేడియోగ్రాఫర్ భాస్కర్, మహేష్, టిబి నోడల్ పర్సన్ ప్రభాకర్,హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్ లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# పర్యావరణ రక్షణలో భాగస్వాములవ్వాలి

- ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా
- సైన్స్ డే సందర్భంగా 'నో ప్లాస్టిక్' ర్యాలీ



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 23(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని పివి రంగారావు బాలికల గురుకుల పాఠశాలలో సోమవారం సైన్స్ డే సందర్భంగా 'నో ప్లాస్టిక్' ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు గ్రామంలో ర్యాలీ చేపట్టి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా మాట్లాడుతూ.. ప్లాస్టిక్ అధిక వినియోగంతో పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. భూమి, నీరు, గాలి కాలుష్యానికి ప్లాస్టిక్ ప్రధాన కారణమవుతోందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ర్యాలీ సందర్భంగా యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు, వాటి నిషేధం అవసరం గురించి వివరించారు. అనంతరం విద్యార్థుల కోసం డ్రాయింగ్, వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్ పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు.

# తహాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు



తరిగొప్పుల ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య : భారతీయ జనతా పార్టీజనగామ జిల్లా ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి ఎంఎల్ఏ గౌరవనీయులు తాటిపల్లి వెంకట్ రమణారెడ్డి పై కాంగ్రెస్ గుండాలు దాడి చేస్తే పరామర్శించడానికి వెళ్లిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు అక్రమంగా అరెస్టు చేయడం నిరసిస్తూ సోమవారం రోజున మండల కేంద్రంలోని తహసిల్దార్ మైపాల్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు అధికార పార్టీలో ఉన్న కాంగ్రెస్ అరాచకాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కేంద్రాలలో బిజెపి సీనియర్ నాయకులు ఎ డెల్లి రామ్ నరసింహ రెడ్డి బీజేవైఎం ఉపాధ్యక్షులు పెద్ద బోయిన రాజు మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్ బ్రహ్మచారి బూత్ అధ్యక్షులు భూక్య శ్రీకాంత్ శివరాం జొన్న గొని రాజు మరియు జీల సతీష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలి

- యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్



కమలాపూర్ ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రంలో నిరుద్యోగ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఎంపీడీవో గుండె బాబు, సర్పంచ్ పబ్బు సతీష్ లకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతీ యువకులు సరైన నైపుణ్యాలు లేక ఉద్యోగాలు పొందలేకపోతున్నారని అన్నారు. మండల కేంద్రంలో కంప్యూటర్ సిస్టమ్స్, ఎలక్ట్రీషియన్, బ్యూటిషియన్, స్టిచ్చింగ్ వంటి వాటిలో స్కిల్స్ నేర్పించడం కోసం ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసేలా చొరవ తీసుకోవాలన్నారు. ఉన్నత చదువులు చదివి ఉపాధి లేక చాలామంది యువకులు ఇంటికే పరిమితం అవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్,వార్డు సభ్యులు శ్రీనివాస్, ఐలయ్య, బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు అశోక్, యువజన నాయకులు రాజేష్ పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ ఏఈ, డీఈ లపై అదనపు కలెక్టర్ కు ఫిర్యాదు

## - కామారెడ్డిగూడెం సర్పంచ్ చింత రవి



దేవరుప్పుల ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ ఉపాధి హామీ అధికారుల ప్రమేయం లేకుండా సమాచారం ఇవ్వకుండా పంచాయతీరాజ్ శాఖ పాలకుర్తి డిఈ చారి, దేవరుప్పుల ఏఈ మహేష్ ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై వ్యక్తిగత కమిషన్లకు ఆశపడి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ దేవరుప్పుల మండలంలోని కామరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఫార్మేషన్ మెటల్ రోడ్డు పనులు గ్రామానికి సంబంధించిన ఉపాధి హామీ పనులను ఇష్టానుసారంగా చేస్తున్నారని సర్పంచ్ చింత రవి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ ను వారి చాంబర్ లో కలిసి పంచాయతీరాజ్ శాఖ ఏఈ డీఈ లపై ఫిర్యాదు చేయడం జరిగిందని సర్పంచ్ చింత రవి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులను సర్పంచ్ నిర్వహించాలని చట్టం ఉన్నప్పటికీ చట్టానికి తూట్లు పొడిచి ఉపాధి హామీ అధికారులను లెక్కచేయకుండా వారికి సమాచారం ఇవ్వకుండా వారి పర్యవేక్షణ లేకుండా ప్రభుత్వ అధికారులైన ఏఈ డీఈలు చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అదనపు కలెక్టర్ కు తెలిపి వారిపై ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఉపాధి హామీ పనులలో గ్రామ పంచాయితీ పాలకవర్గానికి సంబంధం లేకుండా ప్రైవేట్ వ్యక్తులతో ఏ అధికారైనా పనులు చేపట్టినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

## - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్ గౌడ్
## - కస్తూర్బా గాంధీ విద్యార్థులకు పెన్నులు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

గూడూరు ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్( సూర్య): విద్యార్థులు పట్టుదలతో చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని అమ్మానాన్నల కలను నిజం చేయాలని, పుట్టిన ఊరుకు మంచి పేరు తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్ గౌడ్ అన్నారు, జిల్లా గూడూరు మండలం బ్రాహ్మణపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో సోమవారం రోజు ఇంటర్ విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్ గౌడ్ మండల ఎంఈఓ, రవికుమార్ విద్యాలయ ఎస్ఓ సునీతతో కలిసి పెన్నులు, పరీక్ష ప్యాడ్ లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చదువుతోనే జీవితం ఉన్నతంగా మారుతుందని, మంచి భవిష్యత్తు ఏర్పడుతుందని సమాజంలో గౌరవ మర్యాదలు దక్కుతాయని అన్నారు. చదువుకునే క్రమంలో ఎదురయ్యే చిన్న చిన్న ఇబ్బందులకు భయపడవద్దని, ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని, అలాంటి విద్యార్థులకు తన సహకారం నిరంతరం ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం ఎంఈఓ రవికుమార్ మాట్లాడుతూ.విద్యార్థులకు అండగా ఉంటూ వారి చదువులకు సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. ఎస్ ఓ సునీత మాట్లాడుతూ. తమ పాఠశాల విద్యార్థులకు నిరంతరం సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావడం తమ విద్యార్థుల అదృష్టమని అన్నారు. అనంతరం, ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఉత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థిని వైష్ణవిని సతీష్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపతి శ్రీనివాస్, లోకేష్ పూనం, మణి పటేల్ ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# వేసవి సెలవులలో జరిగిన శిక్షణ తరగతులకు ఈ ఎల్స్ మంజూరు చేయాలి

## - డిటిఎఫ్ మండల అధ్యక్షులు రాజు



నెల్లికుదురు ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్(సూర్య) : వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులకు జరిగిన శిక్షణ తరగతులకు ఈ ఎల్ సి మంజూరు చేయాలని డిటిఎఫ్ మండల అధ్యక్షులు మండల రాజు అన్నారు. సోమవారం మండల శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయులకు సిసిఎల్ మంజూరు చేయాలని డిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి రాందాస్ కు రిప్రజెంటేషన్ అందజేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు గత వేసవి సెలవులలో జరిగిన శిక్షణ తరగతులకు హాజరైనటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఆర్జిత సెలవులు మంజూరు చేయాలని, సర్పంచ్ ఎన్నికలలో సెలవు దినాలు అయినటువంటి జనవరి 10, 11 రోజులలో ఎన్నికల రెండవ దఫా విధులు నిర్వహించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు కంపెన్సేటరీ క్యాజువల్ లీవ్ సిసిఎల్ మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ సభ్యులు ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న గూడూరు సర్పంచ్

## - వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్



గూడూరు ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య ): గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో గతంలో కోతుల తో గ్రామ ప్రజలు అష్ట కష్టాలు పడుతుంటే చలించిపోయిన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ గ్రామ ప్రజల మనవి మేరకు తన సొంత ఖర్చులతో కోతులను పట్టించి గ్రామ ప్రజలకు కోతుల నుండి ఊరటను కల్పించారు సర్పంచ్ ఎన్నికల్లో వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ ఇచ్చిన మాట ప్రకారం గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలో కోతుల వల్ల ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు అని చూసి ఎలక్షన్ ప్రచారం లో గూడూరు గ్రామ ప్రజలకు మాట ఇచ్చి కోతుల బెడద నుంచి ప్రజలకి ఎలాంటి ఇబంది ప్రమాదాలు జరగనివ్వమని మాట ఇచ్చి మాట ప్రకారం సోమవారం కోతులని పట్టించారు.

# వార్డులో దోమల నివారణ చర్యలు చేపట్టాలి

## - మూడో వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి




జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్): జనగామ పట్టణంలోని మూడో వార్డులో దోమల సమస్య నివారణ కోసం చర్యలు చేపట్టాలని మోరీళ్లలో పేరుకుపోయిన పుడిక చెత్త చెదారాన్ని తొలగించాలని మున్సిపల్ మేనేజర్ గజ్జల రాములుకి మూడో వార్డు కౌన్సిలర్ బూడిద జ్యోతి ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేయడమైనది ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సిపిఎం శాఖ కార్యదర్శి గుండు శశిరేఖ, మహిళా సంఘం నాయకురాలు మలిపేల వాణి, సిపిఎం నాయకులు బూడిది రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# నాగర్ కర్నూల్ కుమ్మెర జాతరలో దాడిచేసి పసికందును చిదిమేసిన అగ్రకుల నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి




నల్లబెల్లి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ సూర్య, నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో బహుజనులపై దాడిచేసి తీవ్రంగా హింసించి రెండు నెలల పసికందును చిదిమేసిన అగ్రకుల పెత్తందార్లపై హత్యానేరం నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలనీ .మండల కేంద్రమైన నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో బహుజన మల్లన్న జాతరలో అగ్రకుల పెత్తందార్ల పెత్తనం ఏమిటన్నారు.లక్షల భక్తులు దర్శించుకొనే బహుజన జాతరలో ప్రతీ భక్తుని దగ్గర వంద రూపాయలు వసూలు చేస్తూ రశీదు ఇవ్వకుండా, దందా చేస్తుంటే పోలీసులు, ప్రభుత్వం ఏం చేస్తుందన్నారు.డబ్బులు వసూలు చేస్తూ రశీదు అడిగినందుకు కీర్తి అనే మహిళపై ఆమె తల్లి చంద్రకళ పై దాడిచేసి దర్శనం చేయకుండా బయటకు పంపించటమే కాకుండా, ప్రశ్నించిన కీర్తి సోదరుడైన గణేష్ ను కొబ్బరికాయల గదిలో బంధించి మూడు గంటలపాటు కొందరు రెడ్లు సామూహికంగా దెబ్బలు కొడుతుండగా తప్పైందనీ వేడుకొన్నా వదలకుండా కొడుతుంటే తన రెండు నెలల పసికందును శ్రీనివాస్ రెడ్డి కాళ్ళపై వేసినా కనికరించకుండా పసిపాపను కాళ్ళతో తొక్కి తన్ని బయటకు విసిరేయగా ఆ పసిపాప చనిపోయిందనీ బాధితులు చెప్పుతుంటే అగ్రకుల రాక్షసత్వం ఎంత భయానకంగా ఉందో బహుజనులు ఆలోచించాలన్నారు. వెంటనే కీర్తి కూతురు హంతకులపై హత్యానేరం నమోదు చేసి నిందితులను అరెస్ట్ చేయాలనీ డిమాండ్ చేశారు. లేకపోతే ఎస్సీ ఎస్టీ బీసీలందరం ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు, అణగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు పరికి కోర్నేలు, రజక సంఘం మండల అధ్యక్షుడు దర్మారపు సాంబయ్య మాజీ ఎంపిటిసి వై నాలావీరస్వామి, సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్, సిపిఎం మండల నాయకులు బొడిగె సమ్మయ్య, బీసీ హక్కుల సాధన సమితి మండల నాయకులు మాటూరి హారీష్, లింగయ్య పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర ఓసి జెఎసి ఆధ్వర్యంలో ధర్నా




నల్లబెల్లి ఫిబ్రవరి 23 సూర్య మేజర్ న్యూస్. అగ్రకుల పేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు పాటుపడుతూ ముందుగా పోరాటాల గడ్డ ఓరుగల్లులో పోరు రాజేసి ఈరోజు ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా చౌక్ వద్ద ఓసి జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న. ఓసి జెఏసి గౌరవ అధ్యక్షులు అమరావది లక్ష్మీనారాయణ ఓసి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జైపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి దుబ్బ శ్రీనివాస్ కోశాధికారి నడిపెల్లి వెంకటేశ్వరరావు రామారావు పశుపతి గుప్తా నల్ల.సంజీవరెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు గందె శ్రీనివాస్ గుప్తా గార్లపాటి నాగేంద్రబాబు ఓలం సదాశివుడు దాచేపల్లి సీతారాం తోట హరీష్ అల్లాడి బద్రి కృష్ణమూర్తి ఇరుకుల్ల రామకృష్ణ గార్లపాటి శ్రీనివాస్ ఆగిరి వెంకటేశ్వర్లు పుల్లూరు దామోదర్ అన్ని సంఘాల వివిధ రాష్ట్రాల రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు 15 డిమాండ్లతో కూడిన ప్లకార్డ్స్ తో సుమారు 400 మంది నాయకుల ఆధ్వర్యంలో మూడు గంటల పాటు ధర్నా చేసి ఢిల్లీ ఎలక్ట్రాన్ మీడియా ప్రింట్ మీడియాతో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.

# ఇందిరమ్మ రాజ్యంలో బహుజనులకు రక్షణ లేదా

**- బీసీ పసిబిడ్డ ప్రాణాలు తీసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి**

**- మడిపడిగ చంద్రశేఖర్. బిఎస్పీ జనగామ జిల్లా అధ్యక్షులు**



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్): ఇందిరమ్మ రాజ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో బహుజనుల ప్రాణాలకు రక్షణ లేదని బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ విమర్శించారు.సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రెండు నెలల బీసీ చాకలి బిడ్డ ప్రాణాలు బలిగొన్న ఆధిపత్య వర్గాల వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.హోం శాఖను తన వద్దే పెట్టుకొని పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన చేతకాకుంటే తక్షణమే రాజీనామా చేయన్నారు.రాష్ట్రంలో బహుజన కులాల పై దాడులు,దౌర్జన్యాలు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు.బాధిత కుటుంబానికి ప్రత్యేక ఆర్థిక సహాయం చేసి రక్షణ కల్పించాలన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయకుంటే బహుజనులంతా ఏకమై పెద్దఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మబ్బు ఉదయ్, జిల్లా కార్యదర్శి చిలుముల అర్జున్, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ భాషపాక రాజేశ్వరి, కొడకండ్ల మండల అధ్యక్షులు ఎల్పుకొండ కుమారస్వామి, నాయకులు కొంపల్లి బిక్షపతి, తాండ్ర సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను ఆదుకొనుటకు ప్రభుత్వం ప్రకటన జారీ చేస్తామనటం హర్షనీయం

**- ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబారావు**

నల్లబెల్లి, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ సూర్య, తెలంగాణ తొలి దశ మలిదశ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రం ఏర్పడే వరకు కంకణబద్ధులై పనిచేసిన తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తెలంగాణ ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులను ఆదుకొనుటకు త్వరలో ప్రకటన జారీ చేస్తారని క్యాబినెట్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ మరియు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ మధ్యనే ప్రకటించడం హర్షినియమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల సాంబరావు హర్షం వ్యక్తం చేసినారు. వారు నల్లబెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతు తొలిదశ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో ఆనాడు 300 పైచిలుకు ఉద్యమకారులు అమరులైతే మలిదశ తెలంగాణ ఉద్యమంలో దాదాపు 1200 మంది అమరులైనారని, నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న తెలంగాణ 10 జిల్లాలలోని మలిదశ ఉద్యమకారులు మండల స్థాయిలో,డివిజన్ స్థాయిలో, జిల్లా స్థాయిలో, గ్రామస్థాయిలో ఉద్యమం సడలకుండా బలియామైన స్వరాష్ట్రకాంక్ష కొరకు వంటా వార్పుకార్యక్రమాలు, కుల సంఘాలను ఐక్యం చేసి రిలే నిరాహార దీక్షలు,అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాలు, మంత్రులను ఎమ్మెల్యేలను గ్రామాలకు రాకుండా చూడడం, అన్ని శాఖల ఉద్యోగులను ఉద్యమంలో భాగస్వాములను చేయడంలో అనేకమైన ఎత్తుగడలతో ఉద్యమాన్ని కాపాడుకుంటు పోలీసు నిర్బంధాలను, కేసులను సైతం తట్టుకుంటు కోర్టుల చుట్టు తిరుగుతు లాటీలకు, తూటాలకు ఎదురు వెళ్లిన ఘనత ఉద్యమకారులకే చెందుతుందని వారు అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ఉద్యోగుల కృషి ఎనలేనిదని అలాగే కవులు కళాకారుల కృషి అభినందనీయమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత తొలి ముఖ్యమంత్రి వర్యులు అయిన అమాత్యులు కేసీఆర్ గారు 1200 మంది ఉద్యమకారులు ఆత్మబలిదానాలు చేసుకుంటే కేవలం 500 మంది కుటుంబాలకు చెందిన వారికి పది లక్షల రూపాయలు ఉద్యోగ భద్రత కల్పించినాడని మిగిలిన 700 మంది పైచిలుకు ఉద్యమకారుల కుటుంబాలను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కాగానే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ప్రతిపక్షంలో లేకుండా చేయడమే కాకుండా అనేక కేసులకు గురి అయ్యి కోర్టుల చుట్టు తిరిగి తెలంగాణ ఏర్పడే దాక కెసిఆర్ ఏర్పాటు చేసిన కోదండరాం నేతృత్వంలోని ఐక్య జేఏసీలో పనిచేసిన అనేకమంది ఉద్యమకారులను గాలికి వదిలివేసినాడని 9 సంవత్సరాల పరిపాలనలో ఏనాడు ఉద్యమకారుల ఉసేత్తకుండ తానే తెలంగాణ తెచ్చినానని ఎవరి పాత్ర ఏమీ లేదనే విధంగా దీక్ష దివాస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినాడని బాధను వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులు ,కవులు కళాకారులు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందన్నారు.ప్రత్యేక కమిటీ వేసి దీన్ని మరో రెండు సంవత్సరాల పాటు నాన్చకుండా ఉద్యమకారులకు తగిన గుర్తింపు ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మలిదశ , ఉద్యమకారుల ఫోరం మండలాధ్యక్షుడు తంగెళ్ల భాస్కర్, కోశాధికారి ఓదెల రవి, మండల కార్యదర్శి కొత్తగట్టు ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు పల్లికొండ రవి సామాల దేవేందర్, బత్తిని మల్లయ్య పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాపాయ పరిస్థితుల్లో తక్షణ స్పందనకు మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ 'కోడ్ బ్లూ టీమ్' సిద్ధం

వరంగల్, ఫిబ్రవరి 23, మేజర్ న్యూస్ సూర్య,మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్‌లో ఏర్పాటు చేసిన 'కోడ్ బ్లూ టీమ్' ప్రాముఖ్యత , అత్యాధునిక అత్యవసర వైద్య సేవలపై వివరించారు. కార్డియాక్ అరెస్ట్, శ్వాస ఆడకపోవడం లేదా రోగి అకస్మాత్తుగా కుప్పకూలడం వంటి ప్రాణాపాయ పరిస్థితుల్లో 'కోడ్ బ్లూ' ప్రకటించబడుతుందని వైద్యులు తెలిపారు. ఈ సమయంలో క్రిటికల్ కేర్ నిపుణులు, అనస్తీషియా వైద్యులు, ఎమర్జెన్సీ వైద్యులు , నర్సింగ్ సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం వెంటనే స్పందించి అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ మరియు రీససిటేషన్ చికిత్సలను అందిస్తుందని పేర్కొన్నారు. ఈ వేగవంతమైన స్పందన రోగుల ప్రాణాలను కాపాడటంలో కీలకంగా ఉండటంతో పాటు సమస్యలు తలెత్తే అవకాశాలను గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు.ఈ కోడ్ బ్లూ టీమ్‌కు ఎమర్జెన్సీ మెడిసిన్ కన్సల్టెంట్ హెచ్‌ఓడీ డా. దినేష్, క్రిటికల్ కేర్ కన్సల్టెంట్ డా. దీపక్, అనస్తీషియా కన్సల్టెంట్ డా. వాసు, క్రిటికల్ కేర్ కన్సల్టెంట్ డా. శాలిని నాయకత్వం వహిస్తున్నారని, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా మరియు సమర్థవంతంగా చికిత్స అందించడంలో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వేగం, సమన్వయం మరియు నిపుణుల వైద్య నైపుణ్యం అత్యంత ముఖ్యమని వైద్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో కోడ్ బ్లూ టీమ్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేందుకు క్రమం తప్పకుండా మాక్ డ్రిల్స్ మరియు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. అత్యాధునిక వైద్య సాంకేతికత, అధునాతన ఐసీయూ సదుపాయాలు, ఆధునిక వెంటిలేటర్ వ్యవస్థలు మరియు అత్యాధునిక మానిటరింగ్ పరికరాలతో మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ అత్యుత్తమ క్రిటికల్ కేర్ సేవలను అందిస్తోందని తెలిపారు.ఎన్ఏబీహెచ్ గుర్తింపు పొందిన ఈ ఆసుపత్రి జాతీయ స్థాయి నాణ్యత మరియు రోగి భద్రత ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ, 24 గంటల ఎమర్జెన్సీ మరియు క్రిటికల్ కేర్ సేవలను అందించడంలో కట్టుబడి ఉందని తెలిపారు.ప్రజలకు సురక్షితమైన, సమయోచితమైన మరియు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే లక్ష్యంగా మెడికవర్ హాస్పిటల్స్ వరంగల్ అత్యవసర స్పందన వ్యవస్థలను మరింత బలోపేతం చేస్తూ ముందుకు సాగుతోందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి



# తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన రాజ్యమేలుతుంది

**- తహసిల్దార్ కార్యాలయం ముందు బిజెపి నాయకుల నిరసన**

**- బిజెపి మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్**



దంతాలపల్లి,ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య):భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుని అక్రమ అరెస్టును నిరసిస్తూ దంతాలపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట భారతీయ జనతా పార్టీ నాయకులు మూతికి నల్ల బ్యాడ్జిలు కట్టుకొని సోమవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన రాజ్యమేలుతుందన్నారు. గత వారం రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో హిందువులపై ,హిందూ దేవాలయాల పై జరుగుతున్న భౌతిక దాడుల పై కాంగ్రెస్ ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్



చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలోని ఎమర్జెన్సీ రోజులను మళ్లీ గుర్తుకు తెస్తుంది అన్నారు. ప్రజా పాలన గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీల అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యురాలు సరెడ్డి రాణి రెడ్డి, మండల అధ్యక్షులు భరత్ గౌడ్, పెద్దముప్పారం వార్డు సభ్యులు పోలంపల్లి రమణ శర్మ,దంతాలపల్లి బిజెపి వార్డు సభ్యులు చీకటి చిన్న మహేష్ గౌడ్, కారుపోతుల ఉప్పలయ్య, భీష్మ, చిన్నాల ప్రవీణ్, సత్యనారాయణ, శశి, మునీశ్వర్ గౌడ్, రుద్రేశ్వర్ పాల్గొన్నారు.

# టిఆర్‌పి జిల్లా అధ్యక్షుడిగా ఐలయ్య యాదవ్ నియామకం

**- నియామక పత్రం అందజేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్**

దంతాలపల్లి,ఫిబ్రవరి 23 మేజర్ న్యూస్ (సూర్య):- తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా దంతాలపల్లి మండలం పెద్దముప్పారం గ్రామానికి చెందిన బీసీ సామజిక వర్గానికి చెందిన ఊడుగుల ఐలయ్య యాదవ్ ను నియమిస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నియామక పత్రం అందజేసినట్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేమెంతో మాకు అంత అనే నినాదంతో తరతరాలుగా రాజ్యాధికారానికి దూరంగా ఉంటూ, రాజ్యాంగ ప్రకారం మనకు రావలసిన హక్కుల్ని కొట్లాడి సాధించుకునేందుకు, రాష్ట్ర జనాభాలో 95 శాతం ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలు ఐదు,ఆరు శాతం ఉన్న అగ్రవర్ణ కులాల చేతుల్లో గత 70 సంవత్సరాలుగా రాజ్యాధికారం బంధి అయి 95 శాతం జనాభా ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకొని అణిచివేతకు గురి చేయడంతో, మనమెంతో మనకంత అనే నినాదంతో బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలపై గలమెత్తుతూ పురుడు పోసుకున్నటువంటి తెలంగాణ రాజ్యాధికార పార్టీ భవిష్యత్తులో జనాభాలో 95 శాతం ఉన్న అన్ని వర్గాలను కలుపుకొని రాజ్యాధికారం వైపు అడుగులేస్తూ ఆత్మగౌరవం, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా నియమితులైన ఐలయ్య మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను జిల్లా అధ్యక్షునిగా నియమించుటకు ఆదేశాలు జారిచేసిన రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్నకు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదురాజ్ కి ధన్యవాదములు తెలిపారు. అదే విదంగా పార్టీ ఆదేశాలు,విధి, విధానాలు పాటిస్తూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా అహర్నిశలు కృషి చేస్తానని,భవిష్యత్తులో ఎన్నిక ఏదైనా మహబూబాబాద్ జిల్లాలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తానని అన్నారు. నా ఎన్నికకు ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు.





# మనస్థాపంతో వ్యక్తి మృతి

**- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై సాయి కుమార్**



గార్ల, 23 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) భార్య-భర్తలు ఘర్షణ పడి మనస్థాపనకి గురై ఓ గిరిజన యువకుడు మృతి చెందిన విషాధ సంఘటన పూమ్యా తండలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండల పరిధి పూమ్యా తండకు చెందిన గుగులోత్ రవి (33), రాజోలుకు చెందిన రాధా తో పెద్దల సమక్షంలో ఘనంగా జరిగింది. వారి ఇరువురికి ఇద్దరు పిల్లలు కాగా వారి సంసార జీవితం సాఫీగానే సాగుతుంది. ఈ నేపథ్యంలో భార్య భర్తల మధ్య జరుగుతున్న గొడవలు తీవ్ర రూపం డాల్చాయ్. దీంతో ఒక రోజు రాధా తన పిల్లను తీసుకోని పుట్టింటికి వెళ్ళింది. అక్కడే ఉన్న పాఠశాలలో పిల్లలను చేర్పించి, చదివిస్తుంది. తెలుసుకున్న రవి రాజోలులోని ఆ పాఠశాలకు చేరుకొని, భార్య కు తెలియకుండా తన బిడ్డను తీసుకొని పూమ్యా తండాకు చేరుకున్నాడు. సమాచారం అందుకున్న రాధా పూమ్యా తండాకు చేరుకొని భర్తతో ఘర్షణ పడి కూతుర్ని తీసుకొని తిరిగి రాజోలుకు వెళ్ళిపోయింది. ఏం చేయాలో తెలియక మనస్థాపంతో తన ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకొని రవి మృతి చెందాడు. మృతుని అన్న గుగులోత్ శ్రీను స్థానిక పోలీసులకు పిర్యాదు చేయగా, ఎసై బీ సాయి కుమార్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నేడు ప్రజా వేదిక

**-ఎంపీడిఓ మంగమ్మ**




గార్ల, 23 ఫిబ్రవరి సూర్య (మేజర్ న్యూస్) మహాత్మా గాంధి జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేసిన పనుల పై సామాజిక తనిఖీ "ప్రజా వేదిక" నేడు నిర్వహిస్తామని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి మంద మంగమ్మ సోమవారం తెలిపారు. సోమవారం ఉదయం 9.30గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరగవలసిన ఓపెన్ ఫోరంకు సంబంధిత అధికారులు సకాలంలో హాజరు కాకపోవడంతో వాయిదా వేశామని, నేడు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రోడ్డులోని "రైతు వేదిక" లో మంగళవారం ఉదయం 11.30 గంటలకు సామాజిక తనిఖీ మొదలవుతుందని, అందరూ.. సకాలంలో హాజరు కావాలని ఆమె కోరారు.

# మా ఆఫీసు.. మా ఇష్టం!

**- 11 గంటలైనా ఖాళీ కుర్చీలే...**

**- ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది గైర్హాజరు?**



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 23(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్లక్ష్య వాతావరణం నెలకొంది. ఉదయం 11 గంటలు దాటినా కార్యాలయంలో ఎంపీడీవోతో పాటు ఇతర సిబ్బంది విధులకు హాజరు కాకపోవడంతో కుర్చీలు ఖాళీగా కనిపించాయి. కేవలం జూనియర్ అసిస్టెంట్ మాత్రమే విధుల్లో ఉండగా, మిగతా సిబ్బంది గైర్హాజరు కావడం గమనార్హం. సమయపాలన పాటించకపోవడం, అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మండల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉండాల్సి ఉన్నప్పటికీ, "మా ఆఫీసు.. మా ఇష్టం" అన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని ప్రజలు అంటున్నారు. బాధ్యతా రహితంగా వ్యవహరించే సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుని, కార్యాలయాల్లో క్రమశిక్షణ పాటించేలా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.